# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజూల దాసు

తెలంగాణ శనివారం, 09 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 11 పేజీలు 08 వెల : 6/-


# రేవంత్‌రెడ్డి VS రాజగోపాల్‌రెడ్డి

## మునుగోడుకు ఉపఎన్నిక తప్పదా?

- మునుగోడులో రేవంత్ రెడ్డి వర్సెస్ రాజగోపాల్ రెడ్డిల మధ్య మౌన యుద్ధం
- ఒక నియోజకవర్గంలో ఒకరు ముఖ్యమంత్రి.. మరొకరు కాంగ్రెస్ తిరుగుబాటు నేత?
- కాంగ్రెస్‌లో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మంత్రి పదవి విషయంలో విభేదిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- శక్తి సమీకరణాలలో గత కొన్ని నెలలుగా ఇరువురి మధ్య కొనసాగుతున్న మౌన రాజకియ యుద్ధం
- రాజగోపాల్ రెడ్డి చుట్టూ ఉన్న జరుగు జరుగు నేతల భ్రమల్లో ఒంటరి నాయకుడౌతాడా?
- 2028 జరిగే ఎన్నికల కోసం ముందస్తు శక్తి సమీకరణలో భాగంగా ఇరు శక్తివంతమైన నేతల ప్రయత్నాల?

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమైన నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బ్రదర్స్. ఇరువురు 2023లో జరిగిన ఎన్నికల్లో అన్న నల్గొండ నుంచి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అంతేగాక నల్గొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఒక స్థానం మినహా కాంగ్రెస్ పార్టీ అన్ని నియోజక వర్గ స్థానాలలో విజయం సాధించి రికార్డ్ స్థాపించింది. మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన రాజకీయాలు ఒక స్ట్రాటజీతో కొనసాగిస్తుంటారు. ఇరువురు నాయకులకు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం రాజకీయంగా ఊపిరి పోసింది. ఇరువురు కాంగ్రెస్ పార్టీ దిగ్గజాలే?2022 లో జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజిపిలో చేరినారు. అప్పట్లో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి రాజగోపాల్ రెడ్డి ఓటమి పాలయ్యారు. తదనంతరం ఆయన రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారింది. బిజెపిలో ఇమడలేక కాంగ్రెస్ గూటికి చేరారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగి భారీ మెజారిటీతో విజయం సాధించారు. అప్పటివరకు టికెట్ ఆశించిన చిలుమల కృష్ణారెడ్డి బిజెపిలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అప్పటి ఏఐసీసీ ఇంచార్జ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ ఆయన చేరికను టీపీసీసీ రద్దు చేసినట్లు విశ్వసనీయమైన సమాచారం. మంత్రివర్గ విస్తరణ సందర్భంగా తనకు మంత్రి పదవి రాకుండా నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు జానారెడ్డి అడ్డుపడటంతో తనకు మంత్రి పదవి రాలేదని అప్పట్లో బాహాటంగా ఆయన మీడియా ముందు వచ్చి ప్రకటన ఇచ్చిన విషయం తెలిసిందే. అప్పటినుండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో విభేదాలు పెంచుకున్నారు. ఈ మధ్యకాలంలో రాజ గోపాల్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి తో విభేదిస్తూ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులను దుయ్యపడుతూ యబట్టు ఇస్తున్న పత్రిక ప్రకటనలో, మీడియా ఇంటర్వ్యూలు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ తో కలవడం, ముఖ్యమంత్రి తనకిచ్చిన హామీని తుంగ్ విషయం, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్లో చోటు చేసుకుంటున్న విషయాలన్నిటిని డీకే శివకుమార్ తో చెప్పినట్లు తెలిసింది, అంతేగాక తన గురించి ఏసి వద్ద సిఫారసు చేయాల్సిందిగా ఆయన కోరినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేగాక ఈ మధ్యకాలంలో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రభుత్వం తప్పులు మీద తప్పులు చేస్తూ ఉంటే తాను భయపడాల్సిన అవసరం ఏముందని, ముఖ్యమంత్రి తప్పులు చేస్తే నేనెందుకు అందించాలి అని సూటిగా మాట్లాడే ధోరణితో రాజగోపాల్ రెడ్డి విద్యార్థుల వేసే ప్రతి అడుగులపై నిఘా వేసి ఉంచారు. అంతేగాక తాను బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా అంతకన్నా ముందు ముఖ్యమంత్రి సానే తోడుగా వ్యవహరించిన చలమల కృష్ణారెడ్డి మళ్లీ మునుగోడు నియోజకవర్గం లో పావులు కదుపుతూ గ్రామ గ్రామాన పర్యటనలు చేస్తున్నట్లు సమాచారం. గతంలో తనకిచ్చిన హామీలను ముఖ్యమంత్రి నెరవేర్చడం లేదని, వాహటంగా ఆయన అసంతృప్తిని వ్యక్తపరుస్తూ తన రాజకీయ జీవితాన్ని, అతని



రాజకీయ వ్యవహరచనలను తనికి అతనే చెడగొట్టుకుంటు అగ్ర నాయకుల చుట్టూ తిరుగు తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు, రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ముఖ్య నాయకులు, మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వ్యవహార శైలిని అదునుగా తీసుకున్న ముఖ్యమంత్రి, తాను తెలుగుదేశం పార్టీలో ఉన్న సందర్భంగా తన పాత మునుగోడు ముఖ్య నాయకులు, అనుచరులను, అప్పట్లో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్, చల మల కృష్ణారెడ్డి ని కాంగ్రెస్ చేర్చుకొని పార్టీ బలాన్ని పెంచుకుంటూ, అంతరంగికంగా వారిని నామినేట్ పదవులు ఇస్తూ ముఖ్యమంత్రి వేస్తున్న అడుగులతో రాజగోపాల్ రెడ్డి ఒంటరి నాయకుడిగా చేయాలని గుటుచప్పుడు కోకుండా చదరంగం ఆటను సీఎం ఆడుతు రాజగోపాల్ రెడ్డి ని ఒంటరిగా చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయా అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంతేగాక ముందస్తు శక్తి సమీకరణల లో బిజెపి, టిఆర్ఎస్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఈ పరిస్థితులలో రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాలు హాట్ టాపిక్ ఆ మారాయి.

ఈ నేపద్యంలో రాజగోపాల్ రెడ్డి ఈ నెల 6న కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ తో కలిసి రేవంత్ రెడ్డి వ్యవహార శాలి పై ఫిర్యాదు చేసినట్లు, తన ఫిర్యాదును ఎఐసిసి వర్గాలకు తెలపాలని కోరినట్లు తెలిసింది. గతంలో రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ వ్యతిరేక వ్యాఖ్యలు చేసినప్పటికీ అప్పట్లో ఎఐ సిసి గాని టి పి సి సి కానీ చర్య తీసుకోకపోవడం కేవలం హెచ్చరికతో సరిపుచ్చుకొని మునుగోడు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిన దాఖలాలు తెలిసిన విషయం విధితమే. అంతేగాక ఈ నెల 10న టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎంపీ మల్లు రవి అధ్యక్షతన గాంధీ భవన్లో సమావేశం కానున్నది.. ఈ మేరకు రాజగోపాల్ రెడ్డి వ్యవహార శైలిపై ఆయన చర్చించే అవకాశం ఉన్నది. అంతేగాక రాజగోపాల్ రెడ్డిని ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా సూచించినట్లు విశ్వసినీయ సమాచారం. ఈ నేపథ్యంలో సుదీర్ఘ రాజకీయ చరిత్ర, సూటిగా మాట్లాడే తత్వం కలిగిన రాజగోపాల్ రెడ్డి నిజంగా తన పదవికి రాజీనామా చేస్తారా. చేస్తే? మునుగోడు నియోజకవర్గంలో మరో మారు ఉప్ప ఎన్నికలకు ఆ నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉంటారా, ఒకవేళ ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగేనా అన్న విషయం వేచి చూడాల్సిందే!!.

# హైదరాబాద్ వరదలకు శాశ్వత పరిష్కారం

### వర్షపు నీరు మూసీలోకి వెళ్లేలా ప్రణాళికలు : సమీక్షలో సీఎం రేవంత్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్‌లో కురిసే వర్షాలతో ఉత్పన్నమయ్యే వరదల సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి కురిసి న వర్షానికి హైదరాబాద్ నగరం అతలాకుత లమైన పరిస్థితులపై శు క్రవారం సీఎం అధికారులతో విపులంగా చర్చించారు. వానలతో తలెత్తే వరద ఇబ్బందుల గురించి మాట్లాడారు. ఇందుకు సంబంధించి అన్ని విభాగాల అధికారుల అభిప్రా యాలను తెలుసుకున్నారు. వరదనీటి ప్రవాహానికి అడ్డంకులు ఉండటమే నగరంలో ఈ దుస్థితి తలెత్తడానికి కారణమని అధికారులు సీఎంకు వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌లో వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నగరంలోని వరదనీరు మూసీని చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి చెరువు, నాలాలు, ఇతర కాలువలను మూసీకి అనుసంధానం చేయాలని సూచించారు. చెరువుల పునరుద్ధరణ, నాలాల వెడెల్పు ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం చెప్పారు. ఎ భవిష్యత్‌లో నగరంలో ఇలాంటి సమస్య పునరావతం కాకుండా ఉండాలంటే మూసీ పునరుజ్జీవనం అవసరమని అభిప్రాయపడ్డారు. ఆ దిశగా ప్రణాళికలు



రూపొందించాలని అధికారులకు చెప్పారు. మూసీ పునరుజ్జీవనంతో వర్షాకాలంలో నీటి ప్రవాహం, ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టొచ్చన్నారు. ఆ దిశగా హైదరాబాద్ నగర అభివద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని వివరించారు.

# ఎస్ఎల్‌బిసి పనుల పునరుద్ధరణకు రూట్ మ్యాప్




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అర్ధాంతరంగా నిలిచిపోయిన శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్(ఎస్ఎల్‌బిసి)ప్రాజెక్టు పనుల పునరుద్ధరణకు ప్రణాళిక బద్ధంగా కార్యాచరణతో ముందుకుసాగాలని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎస్ఎల్‌బిసి కార్యచరణ అ మలుకు అవసరమైన నిధులను సమకూర్చుకోవడంతో పాటు పాలనపరమైన అనుమతుల కోసం త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క మల్లుతో సమావేశం కానున్నట్లు తెలిపారు. ఎస్ఎల్‌బిసి టన్నెల ప్రమాదం త దుపరి ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిపుణుల కమిటి నివేదిక, సూచనలకు లోబడి పునరుద్దరణ చర్యలు చేపడతామన్నారు. శ్రీశైలం దిగువభాగం నుంచి వచ్చే వరద కాలువతో పాటు మిగిలిపోయిన తొ మ్మిది కిలోమీటర్ల టన్నెల్ తవ్వకానికి ఆటంకంగా మారిందని మంత్రి వివరించారు. ఆనీటిని ఎత్తిపోసేందుకు ఏటా రూ.750 కోట్ల విద్యుత్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తుందన్నారు. అత్యంత వెనుకబడిన ప్రాంతాలకు ఫ్లోరోసిస్ రహిత సాగునీరు, తాగునీటిని అందించేందుకు ఉద్దేశించిన ఎస్ఎల్‌బిసి సొ రంగమార్గం పూర్తి అయ్యే సమయంలో ప్రమాదం చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. ఎస్ఎల్‌బిసి పునరుద్దరణ చర్యల్లో భాగంగా నేషనల్ జియోలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(ఎన్జీఆర్ఐ) ఆధ్వర్యంలో హెలికాప్టర్ ద్వారా ఎలక్ట్రోమేగ్నటిక్ సర్వే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు.

మిగతా 8లో..

# ఇసికి ఐదు ప్రశ్నలు



**బెంగళూరు:** ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాను ప్రశ్నలు సంధిస్తుంటే ఎన్నికల సంఘం ప్రమాణ పూర్వకంగా అఫిడవిట్ సమర్పించాలని అడుగుతోందని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ మండిపడ్డారు. తాను పార్లమెంట్‌లోనే రాజ్యాంగంపై ప్రమాణం చేశానని, ఇప్పుడు కొత్తగా చేయడానికి ఏముందన్నారు. శుక్రవారంనాడు ఇక్కడ నిర్వహించిన 'ఓటు అధికార ర్యా లీ'లో రాహుల్ ప్రసంగించారు. పక్కా సమాచారంతో ప్రజలు ఎన్నికల సంఘాన్ని ప్రశ్నిస్తుంటే ఎదురు ప్రశ్నలు వేస్తోందని ఈసీ వైఖరిని దుయ్యబట్టారు. ప్రశ్నించడం మొదలు పెట్టగానే మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్ ఈసీ వెబ్‌సైట్‌లను ఎందుకు మూసివేశారని రాహుల్ ప్రశ్నించారు. తనను బెదిరించడానికి బదులు ఈ సందర్భంగా తాను సంధిస్తున్న ఐదు ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని రాహుల్ సవాల్ విసిరారు. అవి 1. భారత ప్రజలందరికీ బహిరంగపరచడానికి బదులు డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు. 2. సిసిటివి ఫుటేజీ ఎందుకు ఇవ్వట్లేదు, దాని వెనక ఉన్నది ఎవరు. ఆ సాక్ష్యాధారాలను ఎందుకు ధ్వంసం చేస్తున్నారు. 3. నకిలీ ఓట్ల నమోదును ఇప్పటికీ ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. 4. జవాబులు చెప్పడానికి బదులు ఈసీ ఎందుకు బెదిరింపులకు పాల్పడుతోంది. 5.బిజెపికి ఏజెంట్‌లా ఎందుకు వ్యవహరిస్తున్నారు అని ప్రశ్నించారు. 25 లోక్‌సభ స్థానాల్లో బొటాబొటీ మెజారిటీతో బిజెపి గెలిచిందని, అందువల్లే ఈ రోజు ప్రధాని పీఠంపై మోడీ కూర్చున్నారని అన్నారు. దేశ వ్యాప్తంగా ఈవీఎంల డేటాను గనుక బయటపెడితే దొంగతనంగా ప్రధాని పీఠాన్ని మోడీ ఎలా ఎక్కారో బయటపడుతుందన్నారు. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్ ను సంస్థాగతీకరించిన చోరీగా రాహుల్ గాంధీ అభివర్ణించారు.

మిగతా 8లో..

TIMES OF VARTHA (09-08-2025)_times of varha main (13-2).qxd 8/9/2025 8:01 AM Page 2



## ఇందూర్ ఫుట్ బాల్ అకాడమీకి వార్షికోత్సవ శుభాకాంక్షలు

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందూరు ఫుట్బాల్ అకాడమీకి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అకాడమీ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఇందూర్ ఫుట్ బాల్ అకాడమీ ఆధ్వర్యంలో కంటేశ్వర్ లోని పాలిటెక్నిక్ గ్రౌండ్ లో నిర్వహించిన ఫుట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇందూర్ జిల్లా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు పెట్టింది పెరన్నారు. క్రీడలను ప్రోత్సాహించడంతో మానసికంగా, శారీరకంగా దృడంగా ఉంటారన్నారు. జిల్లా కేంద్రంలో క్రీడాకారులకు సరైన సౌకర్యాలతో కూడిన మినీ స్టేడియం కావాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. త్వరలో స్టేడియం నిర్మాణం జరిగేలా కృషి చేస్తా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాల పట్ల ప్రత్యేక ద్రుష్టి పెట్టి క్రీడాకారులకు మౌలిక సౌకర్యాలతో పాటు కోచ్ లను నియమించాలని అన్నారు. ఇందూర్ బిడ్డలు జాతీయ, అంతర్జాతీయ, ఓలంపిక్స్ స్థాయిలో రానించి ఇందూర్ జిల్లాకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, అందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎర్రం సుదీర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మినారాయణ, బీజేపీ నాయకులు, మరవర్ కృష్ణ, నిర్వాహకులు శంకర్, మ్యాడి, మహేష్, విక్కి యాదవ్, సందీప్, రాజు, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్‌లను వినియోగించుకోవాలి

- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి
- నగరంలోని రైతు బజార్ లను సందర్శించిన కలెక్టర్
- బస్తీ దవాఖాన, అమృత్ పథకం పనుల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు, వినియోగదారులకు నేరుగా తక్కువ ధరలకే కూరగాయలు, పండ్లను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్ లను వర్తకులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. నిజామాబాద్ నగరంలోని పులాంగ్, వీక్లీ మార్కెట్, సుభాష్ నగర్, శివాజీ నగర్ ప్రాంతాలలోని రైతు బజార్ లను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. వీటితో పాటు హమాల్వాడిలోని వీధి వ్యాపారుల వర్తక సముదాయం, పాత గంజులో కొనసాగుతున్న మార్కెట్ లను, ఖలీల్ వాడిలో నిర్మితం అవుతున్న సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ సముదాయ భవనాన్ని పరిశీలించారు. చాలా చోట్ల రైతు బజార్లను కూరగాయల విక్రేతలు వినియోగించడం లేదని గమనించిన కలెక్టర్, అందుకు గల కారణాలను ఆరా తీశారు. వినియోగదారులు రైతు బజార్ల లోపలికి రావడం లేదని, రోడ్లకు ఆనుకుని ఇరు వైపుల గల దుకాణాల నుండే కూరగాయలు కొంటున్నారని, దీనివల్ల తాము కూడా రోడ్ల పక్కన అమ్మకాలు జరపాల్సి వస్తోందని పలువురు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే, రోడ్ల పక్కన విక్రయాలు జరపడం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని, పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్లను వినియోగించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. కూరగాయలు, పండ్ల విక్రేతలు అందరూ రోడ్ల పక్కన కాకుండా రైతు బజార్ లలో అమ్మకాలు జరిపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత ధరలకు అమ్మకాలు, నాణ్యత, శుభ్రత వంటివి పాటిస్తూ, అందరూ రైతు బజార్లలోనే విక్రయాలు జరిపితే, వినియోగదారులు ఇక్కడికే వచ్చి కొనుగోలు చేస్తారని అన్నారు. ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ వసతులు తదితర అంశాల గురించి కలెక్టర్ అధికారులతో చర్చించి, సూచనలు చేశారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా వినియోగదారులకు తాజా కూరగాయలు అందేందుకు రైతు బజార్లు వేదికగా నిలవాలని సూచించారు. రైతు బజార్ల అభివృద్ధికి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్, మార్కెటింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. పాత గంజు ప్రాంతంలో ఆక్రమణలను గుర్తించి, వాటిని తొలగించేందుకు డీ-మార్కింగ్ చేయాలని సూచించారు. అన్ని రైతు బజార్లు ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

### బస్తీ దవాఖాన, మంచినీటి ట్యాంకుల నిర్మాణ పనుల తనిఖీ

అమృత్ పథకం కింద తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు నగరంలోని నాందేవ్ వాడ, గౌతంనగర్ లలో కొనసాగుతున్న మంచినీటి ట్యాంకుల నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. పనులు మందకొడిగా సాగడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగంగా చేపట్టాలని కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులకు సూచించారు. అంతకు ముందు నాగారం 300 క్వార్టర్స్ లోని బస్తీ దవాఖానను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

## కంఠాలిలో అన్నా బాహు సాఠె జయంతి వేడుకలు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని జుక్కల్ మండలం కంఠాలి గ్రామంలో లోక్ షాహిర్ అన్నా బాహు సాఠె 105 వ జయంతి వేడుకలు శుక్రవారం నాడు ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా మద్నూర్ ఏఎంసీ చైర్మన్ అయిల్వార్ సౌజన్య రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అన్నా బాహు సాఠె విగ్రాహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాలను చైతన్యంవంతం చేసిన అన్నా బాహు సాఠె కృషిని అందరూ స్మరించుకున్నారు. కుల వివక్ష నిర్మూలన కోసం నిరంతరం పోరాడిన మహా యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమం లో అయిల్వార్ రమేష్, జైరాం, నాగనాథ్, లక్ష్మణ్, యాధు, బాలు, గంగాధర్, జ్ఞానేశ్వర్, నాందేవ్, సంగ్రామ్, శ్రీరామ్, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## 'ఉద్యోగుల సమస్యలపై పోరాడేందుకు పటిష్టం కావాలి'

### టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లాలోని వివిధ శాఖల ఉద్యోగుల సమస్యలపై పోరాడేందుకు పటిష్టం కావాలని ఎంప్లాయిస్ జేసీ చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్ పిలుపునిచ్చారు. ఎంప్లాయిస్ జేసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, కార్యదర్శి నేతికుంట శేఖర్ ఆధ్వర్యంలో టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈసీ ఎజెండా అంశాలపై సభ్యులందరూ మాట్లాడిన అనంతరం టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ.. మొదటగా ఇటీవలే ఆకస్మిక మరణం పొందిన టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆనంద్ బాబు అన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని 2 నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆనంద్ సేవలను కొనియాడుతూ స్మరించుకున్నారు. అనంతరం, కాల పరిమితి దాటిన వివిధ శాఖల ఫోరం ఎన్నికలు రాజ్యాంగబద్ధంగా త్వరగా నిర్వహించుకుని వివిధ శాఖల ఉద్యోగుల సమస్యలపై పోరాడేందుకు పటిష్టం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగస్తుల పెండింగ్ బిల్లులు, సీపీస్, పి ఆర్ సి అమలు, వివిధ అంశాలపై మాట్లాడుతూ.. ఎంప్లాయిస్ జేపీసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్, టిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేనీ (ముజీబ్) అధ్యక్షతన పలుమార్లు ప్రభుత్వానికి ఉద్యోగుల సమస్యలపై 63 అంశాలతో కూడిన ఇతర అంశాలపై వినతి పత్రాలు అందజేసినప్పటికీ నేటికీ కొన్ని మాత్రమే అమలుకు నోచుకున్నాయని, మిగతా పెండింగ్ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించుటకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆగస్టు 15 తర్వాత రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు జిల్లా పక్షాన ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఉద్యోగులందరూ ప్రముఖ పాత్ర వహించి టిఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన నిర్దేశించిన ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయుటకు ఉద్యోగులందరూ సమాయత్తం కావలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశానికి టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చకూరి సతీష్, జిల్లా కోశాధికారి దినేష్ బాబు, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, అన్ని యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బోధన్ మున్సిపల్ కమిషనర్‌గా రాజు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



మున్సిపల్ కమిషనర్ గా ఎ. రాజు బాధ్యతలు చేపట్టారు. బోధన్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న జాదవ్ కృష్ణ ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. దీనితో ఆర్మూర్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రాజు కు బోధన్ మున్సిపల్ బాధ్యతలు అప్పగించారు.

## స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రజతోత్సవ మహాసభల ప్రతినిధిగా సత్యానంద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఈ నెల 8 నుంచి 10 వరకు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కోల్కత్తా మహానగరంలో జరిగిన స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రజతోత్సవ మహాసభలకు టీఎస్ యూటీఎఫ్ (తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) రాష్ట్ర కార్యదర్శి డి. సత్యానంద్ ప్రతినిధిగా హాజరయ్యారు. ఈ రజతోత్సవ మహాసభల్లో "జాతీయ విద్యా విధానం - 2020, సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని, మధ్యాహ్న భోజన స్లాబ్ రేట్స్ పెంచాలని, విద్యార్థులకు సరిపడా అన్ని రకాల స్టేషనరీ అందించాలని, ఉద్యోగుల ఇన్కమ్ టాక్స్ స్లాబ్ రేట్స్ పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి భౌతిక వసతులు కల్పించాలని, స్మార్ట్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయాలని, ఉపాధ్యాయులను భోధనేతర విధుల నుంచి మినహాయించాలని, విద్యా రంగానికి బడ్జెట్ కనీసం జీడీపీ లో 6 శాతం, కేంద్ర బడ్జెట్ లో కనీసం 10 శాతం, రాష్ట్రాల బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాలని, సావిత్రి బాయి పూలే జయంతి జనవరి 3ను జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని, టీచర్ - స్టూడెంట్ నిష్పత్తిని ప్రీ - ప్రైమరీ 1:10, ప్రైమరీ స్కూల్స్ 1:20, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ 1:25, సెకండరీ (హై) స్కూల్స్ 1:30, హయ్యర్ సెకండరీ స్కూల్స్ 1:35 గా ఉండాలనే తదితర అంశాలపై పై జరిగే చర్చల్లో పాల్గొంటారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి %ా%మహాసభలు జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాల్లో జరుగుతాయన్నారు. ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా విద్యారంగంలో జరుగుతున్న పరిణామాలను కూలంకషంగా చర్చించి విద్యారంగానికి ఉపయోగపడే ప్రత్యామ్నాయ మార్గాలను సూచించడం జరుగుతుందని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి సుమారుగా 37 మంది ప్రతినిధులు హాజరుకాగా నిజామాబాద్ జిల్లా నుంచి డి. సత్యానంద్ హాజరయ్యారు. 2022 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరిగిన జాతీయ మహాసభల్లోనూ సత్యానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ నిజామాబాద్ జిల్లా కమిటీ సత్యానంద్ ను అభినందించారు.

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి తదితరులున్నారు.

## రఘునందన్‌ను చంపేస్తామంటూ మరోసారి బెదిరింపు కాల్

హైదరాబాద్: మెదక్ ఎంపి రఘునందన్ రావుకు మరోసారి బెదిరింపు కాల్ వచ్చింది. దుండగులు ఆయనకు ఫోన్ చేసి బెదిరించారు. హైదరాబాద్‌లోనే ఉన్నామని.. సాయంత్రంలోగా చంపేస్తామని అన్నారు. రఘునందన్ రావుకు ఇలా బెదిరింపు కాల్ రావడం ఇది ఆరోసారి. తాజాగా 9404348431 అనే నెంబర్ నుంచి కాల్ వచ్చిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మొదటిసారి రఘునందన్ రావుకు జూన్ 23న బెదిరింపు కాల్ వచ్చింది. మావోయిస్టుల పేరుతో ఆయన్ను సాయంత్రంలోగా చంపేస్తామంటూ బెదిరించారు. దీంతో ఆయనకు భద్రతను పెంచారు. ఆ తర్వాత పలు మార్లు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ప్రతీసారి కూడా ఆయనకు కాల్ చేసి ఇదే విధంగా దుండగులు బెదిరిస్తున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ కగార్ ఆపాలని లేకుండా చంపేస్తామని.. దమ్ముంటే కాపాడుకోవాలని దుండగులు హెచ్చరిస్తున్నారు. దీంతో పోలీసులు ఆయనకు కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు.

# ఎన్నికల కమిషన్ పక్షపాత వైఖరిని విడనాడాలి

### రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

### సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ కు వినతి అందజేసి నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సిపిఎం పార్టీ అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పులాంగు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎన్నికల కమిషన్ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్నికల కమిషన్ వైఖరిని నిరసిస్తూ వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ బిజెపికి వ్యతిరేకంగా ఓట్లు పడతాయి అనుకున్న వారి పేర్లను ఓటర్ లిస్ట్ ల నుంచి తొలగించటం, ప్రధానంగా మైనార్టీలు, దళితుల, ఓట్లనే ఎక్కువగా తొలగించారని, గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూడా 40 నియోజకవర్గాల వరకు ఇదే విధానాన్ని అనుసరించి తప్పుడు పద్ధతుల్లో అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ఇప్పుడు బీహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 64 లక్షల పైగా ఓటర్లను తొలగించటం ఏ విధంగా ప్రజాస్వామ్య పరిరక్షణ అవుతుందో ఆలోచించాలని, ఈ వైఖరి వలన భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని ఆయన విమర్శించారు. బిజెపి తప్పుడు పద్ధతుల్లో అధికారంలోకి రావాలని ఎన్నికల కమిషన్ మీద ఒత్తిడి తీసుకురావడం దానికి ఎన్నికల కమిషన్ తలగొట్టం సరైంది కాదన్నారు. ఈ పద్ధతుల్లో అధికారంలోకి వచ్చి రాబోయే కాలంలో ఏక చక్రాధిపత్యంగా ఎన్నికలు లేకుండా అధికారంలో కొనసాగాలని కుట్ర బిజెపి చేస్తుందని ఆయన విమర్శించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని లౌకికవాద విలువలను తుంగలో తొక్కటానికి బిజెపి అన్ని వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తుందని, దీని మూలంగా భారత రాజ్యాంగ విలువలు పోయి నియంతృత్వం వైపు దారి తీసే ప్రమాదం ఉన్నదని అందువల్ల ఎన్నికల కమిషన్ తన స్వతంత్రతను కాపాడుకొని అక్రమంగా తొలగించిన ఓటర్లను జాబితాలో చేర్చి అక్రమాలు జరిగిన నియోజకవర్గాల్లో విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కలిసి వచ్చే అన్ని శక్తులను కలుపుకొని ఎన్నికల కమిషన్ నిర్ణయాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట రాములు, శంకర్ గౌడ్, వెంకటేష్, కమిటీ సభ్యులు నన్నే సబ్, సుజాత, సురేష్, విగ్నేష్, సభ్యులు కటారి రాములు, నల్వాల నరసయ్య, పార్టీ కార్యకర్తలు కృష్ణ, రాజు, నరసయ్య, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (09-08-2025)_times of varha main (13-2).qxd 8/9/2025 8:01 AM Page 3

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
09-08-2025


# పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. పంద్రాగస్టు సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని, వర్షాలు కురుస్తున్నందున వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని,108 అంబులెన్స్ ను వేడుక వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, ఫారెస్ట్, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, పౌర సరఫరాల, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శనతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలతో ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఉండాలన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పంద్రాగస్టు వేడుకకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ కూడా జాతీయ పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల పేర్లతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువు లోపు పంపించాలని ఆదేశించారు. సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జెడ్పి సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# చేనేత వృత్తిని కొనసాగించడం అభినందనీయం

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



చేనేత వృత్తిని నమ్ముకొని నిరంతరాయంగా అదే వృత్తిని కొనసాగించడంతోపాటు ఎంతో మందికి ఉపాధిని కల్పిస్తూ ఆ వృత్తిని కాపాడుకోవడం అభినందనీయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో 2017 సంవత్సరం నుంచి నేటి వరకు ఎనిమిది సంవత్సరాల పాటు పట్టణ చేనేత సహకార సంఘానికి అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న గుద్దేటి రామకృష్ణను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులవృత్తులు అంతరించిపోతున్న నేటి రోజుల్లో సమాజంలో ఆ మనుగడను కొనసాగించడం గొప్ప విషయం అన్నారు. స్వాతంత్ర ఉద్యమం నుంచి చేనేతకలకు ఒక ప్రత్యేకత ఉందని ఆయన గుర్తు చేశారు. సమాజం ఈ చేనేత వృత్తిని ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా హ్యాండ్లూమ్ సొసైటీ నిజామాబాద్ పట్టణ అధ్యక్షుడు గుద్దేటి రామకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా నాయకుడు మాదాసు స్వామి యాదవ్, సంఘ సభ్యులు మహిపాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ జన్మదిన సంబరాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ పట్టణంలోని కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు నివాసంలో శుక్రవారం జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జహీరాబాద్ ఎంపీగా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు, పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నా ఎంపీ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు అలిబిన్ అబ్దుల్లా ,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ , మాజీ జడ్పీటీసీ గోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కాసుల రోహిత్ , పిట్ల శ్రీధర్ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు, మాజీ సర్పంచ గంగారం ,నాయకులు అజీమ్ , మాజీ ఎంపీపీ ఎజాస్ , అఫ్రోజ్ , మాజీ ఏఎంసీ చైర్మన్లు నార్ల రవీందర్ , నార్ల సురేశ్. నార్ల ఉదయ్, షాహాబ్, వహాబ్, కొట్టంల గంగాధర్, దాసరి శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ బిట్ల సూరి ,రాజేశ్వర్ , మాజీ కౌన్సిలర్ మోతీలాల్ ,రవి , కటక రమేష్ , మాజీ కౌన్సిలర్ హాకీమ్ , లక్ష్మా గౌడ్ , మన్నన్ , కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లపై దృష్టి సారించాలి : కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

## నగర పాలక సంస్థ పని తీరుపై సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, వంద శాతం పన్ను వసూళ్లు జరగాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పనితీరుపై శుక్రవారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ తదితర ఒక్కో విభాగం వారీగా అమలవుతున్న కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష జరిపారు. అన్ని విభాగాల మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ఆస్తి పన్ను వసూళ్లు, నీటి చార్జీలు, తాగునీటి సరఫరా, శానిటేషన్ పనులు, భవన నిర్మాణాలకు అనుమతులు, క్రమబద్ధీకరణ, ఎల్.ఆర్.ఎస్, ఇంజనీరింగ్ పనుల పురోగతి తదితర అంశాలకు సంబంధించిన పనితీరును పరిశీలించిన కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంటి పన్ను వసూళ్లతో పాటు, పాత బకాయిలు కూడా వసూలు చేయాలని ఆదేశించారు. బిల్ కలెక్టర్లు డిమాండు మేరకు పన్నులు వసూలు చేయాలని, అన్నారు. రోజువారీ వసూళ్ల వివరాలను ప్రతీ రోజు సమీక్షించాలని కమిషనర్ దిలీప్ కుమార్ కు సూచించారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలకు సంబంధించి దీర్ఘకాలంగా పెద్ద మొత్తంలో ఆస్తి పన్ను పెండింగ్ లో ఉంటే, వాటి యజమానులకు నోటీసులు జారీ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నోటీసులకు కూడా గడువు లోపు స్పందించకపోతే, అలాంటి వ్యాపార, వాణిజ్య సంస్థలను సీజ్ చేసేందుకు వెనుకాడవద్దని సూచించారు. అదేవిధంగా నీటి చార్జీలు కూడా వసూలు చేయాలని అన్నారు. కొత్తగా గృహ అవసరాలకు నల్లా కనెక్షన్లు మంజూరు చేయాలని, అక్రమ నల్లా కనెక్షన్లు గుర్తించి క్రమబద్ధీకరించాలన్నారు. 100 రోజుల ప్రణాళిక పక్కాగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను కార్యోన్ముఖులు చేశారు. భవన నిర్మాణాలు చేపట్టే వారు నగర ప్రణాళికా విభాగం నుండి తప్పనిసరిగా అనుమతులు పొందేలా చూడాలన్నారు. ఎలాంటి అనుమతులు నిర్మించిన భవనాలకు నిర్ణీత రుసుమును వసూలు చేస్తూ, నిబంధనలకు లోబడి ఉన్న వాటిని క్రమబద్ధీకరించాలని కలెక్టర్ తెలిపారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లు, భవనాలను గుర్తించి, తక్షణమే వాటిలో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించాలని, వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఎల్ఆర్ఎస్ కోసం రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన ప్రొసీడింగ్స్ అందించాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణకు ప్రతీ రోజూ ఉదయం వేళలో పారిశుధ్య సిబ్బంది, శానిటరీ ఇన్స్పెక్టర్లు క్షేత్ర స్థాయిలో విధుల్లో ఉండాలని, పక్కాగా అటెండెన్స్ తీసుకోవాలని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలో ఎక్కడ కూడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. వివిధ దశల్లో ఉన్న ఇంజనీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ రవిబాబు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మైక్రో ఫైనాన్సర్ పై సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు.

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



మైక్రో ఫైనాన్స్ ఆగడాలు మితి మీరి పోతున్నాయని వాటి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ కు పలువురు ఫిర్యాదు చేశారు. మైక్రో ఫైనాన్స్ సురేష్ దౌర్జన్యం పై చర్యలు తీసుకోవాలని అతని ఆగడాలు మితి మీరి పోతున్నాయని వినతి పత్రం లో ఫిర్యాదు చేశారు.రెండు రోజుల క్రితం బోధన్ కు చెందిన మైక్రో ఫైనాన్సర్ సురేష్ అతని అనుచరులు శివ, కాశీనాథ్ లను సాయా గౌడ్ దగ్గర కు పంపించి వడ్డీడబ్బులు ఇవ్వాలని హెచ్చరించారు. త్వరలో చెల్లిస్తానని చెప్పినప్పటికి వినకుండా సాయా గౌడ్ కు చెందిన ద్విచక్ర వాహనాన్ని దౌర్జన్యంగా లాక్కొని వెళ్లారు. బెదిరించి బైక్ ను తీసుకువెళ్ళిన శివ, కాశీనాథ్, సురేష్ లపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లో పేర్కొన్నారు.సబ్ కలెక్టర్ వికాస్ మహాతో కు వినతి పత్రం అందజేసిన వారిలోసిపిఐ (ఎం -ఎల్) న్యూడెమోక్రసీ బోధన్ డివిజన్ కార్యదర్శి పి. వరదయ్య ఉన్నారు.

# కార్మికుల రిటైర్మెంట్ వయస్సు 65 సం.కు పెంచాలి

## అడిషనల్ డైరెక్టర్ కు వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైదరాబాదులో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముప్పగంగా రెడ్డి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్, రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మార్కెట్ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ కు హమాలి, చాట కార్మికుల లైసెన్సుల రెన్యువల్ వయస్సు 58 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచాలని వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ వయసును 58 నుంచి 61 పెంచి అమలు చేస్తున్న పరిస్థితుల్లో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎలాంటి సౌకర్యాలకు నోచుకోని కార్మికులకు 65 సంవత్సరాలు పనిచేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. కార్మికుల శక్తిసామర్థ్యాలు ఉన్నంతకాలం పని చేసుకుంటారని, వారికి ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని, 50 కేజీల బస్తా తూకాన్ని అమలు చేయాలని కోరారు. పై సమస్యలపై సానుకూలంగా స్పందించిన అడిషనల్ డైరెక్టర్ కమిషనర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు సహకారం చేస్తానని హామీ ఇచ్చినట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డు హమాలి యూనియన్ అధ్యక్షులు ఎం. పరుశురాం, కార్యదర్శి జి. శ్రీహరి పాల్గొన్నారు.



# భూ భారతి అర్జీల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తు లను రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు.పాండు తర్ఫ రైతుల నుండి వచ్చిన అర్జీలను శుక్రవారం బోధన్ పట్టణంలోని గ్రామ చావడి వద్ద తహసిల్దార్ విట్ఠల్ పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వనమహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో నిజామాబాదు నగరంలోని వివేకానంద నగర్ కాలనీలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు కాలనీలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఈ సందర్భంగా లయన్స్ జిల్లా అదనపు కోశాధికారి పి. లక్ష్మినారాయణ సూచించారు. లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎ. లింబాద్రి, పి. రాఘవేందర్, కోశాధికారి ఎ. రాజేందర్, పూర్వాధ్యక్షులు జి. రామకృష్ణ రెడ్డి, గంగాదాస్, సభ్యులు వెంకటరమణ, బాబుకృష్ణ, రాజశేఖర్, వివేకానంద నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు నర్సింహారెడ్డి, నర్సారెడ్డి, కోశాధికారి తుకారాం, సభ్యులు విజయలక్ష్మి, శారద, రవి, కృష్ణ, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# పోస్టాఫీసులకు భారీగా క్యూ కడుతున్న మహిళలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2,500 అందిస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.ఈ పథకం డబ్బులు పోస్టాఫీసు ఖాతాలో జమ అవుతుందనే ప్రచారం జరగడంతో శుక్రవారం బోధన్ హెడ్ పోస్టాఫీసు వద్ద పెద్ద సంఖ్యలో మహిళలు ఖాతాలు తెరిచేందుకు క్యూ కట్టారు.అయితే ఈ ప్రచారంపై ప్రభుత్వాల నుంచి తమకు ఎలాంటి అధికారిక సమాచారం లేదని బోధన్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ జాదవ్ ప్రవీణ్ స్పష్టం చేశారు.వచ్చిన వారికి మాత్రం ఖాతాలు తెరిచి ఇస్తున్నట్లు వారు తెలిపారు.

# ఘనంగా లాభనా రాఖీ పౌర్ణమి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రంతో పాటు అన్ని లాభనా లంబాడీ తండాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు లంబాడీ సమాజ్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇది తండాల్లో ఉన్న ఒక ప్రత్యేకమైన సంప్రదాయమని చెప్పారు.ఈ సంప్రదాయం ప్రకారం, పెళ్ళి కాని యువతులు తమ తండాలోని ప్రతి ఇంటికీ వెళ్లి రాఖీ కడతారు. ఇలా రాఖీ కట్టడం అనేది చాలా కాలంగా వస్తున్న ఆచారం. రాఖీ కట్టిన తర్వాత, ప్రతి ఇంటి పెద్దలు ఆ యువతులకు స్వీట్లు లేదా కొంత డబ్బు ఇవ్వడం ఆనవాయితీ.రాఖీ పౌర్ణమి సందర్భంగా తండాలోని పెద్ద నాయకుని ఇంట్లో ప్రత్యేక నృత్య కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. ఈ వేడుకలో మహిళలు, పురుషులు కలిసి ఉత్సాహంగా 'ఖేల్ ఖుద్' నృత్యం చేసి పండుగను జరుపుకుంటారు. ఈ సంప్రదాయం తండా ప్రజల మధ్య ఐక్యతను, అనుబంధాన్ని పెంచుతుందని నాయకులు పేర్కొన్నారు.

# వర్సటైల్ స్కూల్‌లో రక్షా భందన్

## ప్రిన్సిపాల్ మహ్మద్ ఖాలిద్ పాషా ఆధ్వర్యంలో కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వర్సటైల్ స్కూల్ నందు శనివారం రక్షా బందన్ పురస్కరించుకుని ముందస్తుగా శుక్రవారం పాఠశాల ఆవరణంలో ప్రిన్సిపాల్ మహ్మద్ ఖాలిద్ పాషా ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న చెల్లెల అనుబంధం అనిర్వచనీయమైనదని పేర్కొన్నారు. సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని, స్నేహభావంతో కలిగిఉండాలని విద్యార్థులద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
09-08-2025


# తహశీల్దార్ జ్యోతి మృతి రెవెన్యూ శాఖకు తీరని లోటు

**మంచిర్యాల ఆర్డీఓ గూడూరు శ్రీనివాస్ రావు**

**ట్రెసా ఆధ్వర్యంలో తహశీల్దార్ జ్యోతికి ఘన నివాళులు**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని నెన్నెల మండల తహశీల్దారుగా విధులు నిర్వహిస్తూ, ఇటీవల అకాల మరణం పొందిన తహశీల్దార్ జ్యోతి మరణం రెవెన్యూ శాఖకు తీరని లోటు అని మంచిర్యాల ఆర్డిఓ గూడూరు శ్రీనివాస్ రావు తెలిపారు. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ట్రెసా భవనంలో తహశీల్దార్ జ్యోతి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై, ముందుగా జ్యోతి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా ఆమె మృతికి సంతాపంగా ఉద్యోగులందరూ రెండు నిమిషాలు పాటించి, నివాళులు అర్పిస్తూ, తహశీల్దార్ జ్యోతి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ఇటీవల కాలంలో రెవెన్యూ ఉద్యోగులకు చాలా ఒత్తిడి ఉందని, పనిచేసేటప్పుడు ఒత్తిడికి గురి కావద్దని సూచించారు. అనంతరం పలువురు తహశీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు, ట్రెసా నాయకులు మాట్లాడుతూ, తహశీల్దార్ జ్యోతి ధైర్యవంతురాలైన రెవెన్యూ అధికారిని అని, ఆమె అందరితో కలుపుగోలుగా ఉండే మనిషి అని కొనియాడారు. అలాంటి వ్యక్తి ఒత్తిడికి గురి కావడం వల్ల ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే క్రమంలో ఒత్తిడికి గురి కావడం సైతం ఆమె మరణానికి ఒక కారణమని వక్తులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఆమెతో పని చేసిన కాలాన్ని గుర్తుచేసుకొని, భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఇత్యాల కిషన్, కార్యదర్శి ఎల్ కృష్ణ, ట్రెసా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి మధుసూదన్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రావు దేశ్ పాండే, టిజివో జిల్లా అధ్యక్షురాలు వనజా రెడ్డి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, టిజిఆర్ఎస్ఏ అధ్యక్షుడు పోచయ్య, జిల్లాలోని తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ మానస, డాక్టర్ తేజశ్వి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూరు నూతన కార్యవర్గం ఏర్పాటయింది. సమాజ సేవ కార్యక్రమాల నిర్వహణ కోసం ఏడాది పదవి కాలానికి గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ మానస, తేజశ్వి కల ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ఇన్నర్ వీల్ డిస్ట్రిక్ట్ 315 ఏసీ మెంబర్ ఎం. ప్రేమలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులతో పాటు పూర్తి కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని నూతన కార్యవర్గ సభ్యులకు ఆమె సూచించారు. అదే విధంగా నూతన కార్యవర్గాన్ని సన్మానించి అభినందించారు. అంతకుముందు ఇదివరకు అధ్యక్ష కార్యదర్శులుగా వ్యవహరించిన రాచకొండ వైష్ణవి, డాక్టర్ తేజస్వి కల నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి చిద్రవార్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# "పెన్షన్ లో కోత విధించటం అన్యాయం"

**తక్షణమే కోత విధించిన భాగాన్ని తిరిగి చెల్లించాలి**

**తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ ఆధ్వర్యంలో ట్రెజరీ అధికారికి వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ప్రభుత్వ ఫ్యామిలీ పెన్షనర్లకు పుట్టిన తేదీ రికార్డులు ఆఫీసులో దొరకటం లేదనే సాకుతో దాదాపు 936 మందికి జిల్లాలో పెన్షన్ లో ట్రెజరర్ అధికారులు కోత విధించారని, ఇది నియమ, నిబంధనలకు విరుద్ధమని, తక్షణమే కోత విధించిన భాగాన్ని తిరిగి చెల్లించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా ట్రెజరీ అధికారి దశరథ కు వినతి పత్రం అందజేశారు . రీకార్డులు గతంలో కాలిపోయాయని, పెన్షన్ తక్కువ వచ్చిన 70 సంవత్సరాలు దాటిన పెన్షనర్లు తమ పుట్టిన తేదీలు నిర్ధారించే ఆధారాలు ట్రెజరరీ ఆఫీసులో సమర్పించాలని జిల్లా అధికారులు కోరారు. యూనియన్ ప్రతినిధులు ముందుగా కోత విధించిన పెన్షన్ భాగాన్ని వెంటనే చెల్లించాలని వారు కోరారు. డిప్యూటీ డైరెక్టర్ ట్రెజరీ ని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు, నిజామాబాద్ అధ్యక్షుడు సిర్ప హనుమాన్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవీఎల్ నారాయణ, జిల్లా నాయకులు పురుషోత్తం తదితరులు ఉన్నారు.

# పొంగి పొర్లుతున్న బాలమ్మ వాగు రాకపోకలు బంద్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి,ముత్తకుంట గ్రామాలను కలుపుతూ బాలమ్మ వాగు భారీ వరదలకు పొంగి పొర్లుతుంది. దీంతో ఇరువైపులా రాకపోకలు బంద్ అయ్యాయి.బాలమ్మ వాగుపై వంతెన నిర్మాణం పదేళ్లుగా అసంపూర్తిగా ఉంది. ఈ వంతెన పూర్తయితే వర్ని, చందూరు, నసురుల్లాబాద్, బాన్స్వాడ వంటి ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు చాలా సౌకర్యంగా ఉంటుంది.గత పది సంవత్సరాలుగా వంతెన నిర్మాణం కోసం అనేక సర్వేలు నిర్వహించినా,పనులు మాత్రం మొదలు కాలేదు. ఈ ప్రాంతం గుట్టల మధ్య ఉండటం వల్ల కొద్దిపాటి వర్షానికే బాలమ్మ వాగులో నీరు పెరిగి, రాకపోకలు నిలిచిపోతున్నాయి. బోధన్, నిజామాబాద్ గ్రామీణ, బాన్స్వాడ నియోజకవర్గాల పరిధిలో ఈ వాగు విస్తరించి ఉంది.బాలమ్మ వాగు ఇరువైపులా రెండు లైన్ల రహదారి ఉన్నప్పటికీ, వంతెన లేకపోవడంతో చిన్నపాటి వర్షం వచ్చినా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ ప్రాంతం గ్రామాలకు దూరంగా ఉండటంతో,రాకపోకల అంతరాయం గురించి ప్రయాణికులకు ముందుగా తెలియడం లేదు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంతెన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.ఈ వంతెన పూర్తయితే ఈ ప్రాంత ప్రజల రాకపోకల సమస్య తీరుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.

# నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల డిగ్రీ, పీజీ కళాశాలలను తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలి

**పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న డిగ్రీ, పీజీ కళాశాలలు తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల డిగ్రీ పీజీ విద్యార్థులు సర్టిఫికెట్లు, ఇతర అవసరాలకోసం కాకతీయ యూనివర్సిటీకి 200 కిలోమీటర్లకు పైగా వెళ్లవలసి వస్తుందని, పని కాకపోతే అక్కడే ఉండడానికి అనేక ఇబ్బందులు విద్యార్థులు ఎదుర్కొంటున్నారని, రెండు జిల్లాలకు తెలంగాణ యూనివర్సిటీ 100 కిలోమీటర్ల లోపు ఉంటుందని,మిగతా ఇంజనీరింగ్ కోర్సులు లతో పాటు యూనివర్సిటీ పరిధిని విస్తరించాలని కోరారు. తే యూ పరిధిలో ఉన్నడిగ్రీ పీజీ కోర్స్ ల ఫీజులను తగ్గించాలని, ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని, కోర్సు ఫీజుకు తగ్గట్టుగా ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు ప్రిన్స్, దేవిక, రాకేష్, లహరి, రాజేష్, వంశీ తదితదిరులు పాల్గొన్నారు.

# ప్రమోషన్లలో నాట్ విల్లింగ్ అవకాశం కల్పించాలి

**టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ కు వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో స్వచ్ఛందంగా తమకు పదోన్నతి వద్దు అనుకునే వారికి నాట్ విల్లింగ్ ఇచ్చి పదోన్నతి నుంచి తప్పుకునే అవకాశాన్ని కల్పించాలని కోరుతూ టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్ గంగాధర్ ఆధ్వర్యంలో డీఈఓ అశోక్ ను వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదోన్నతుల్లో ఇప్పటికే రెండుసార్లు తమకు పదోన్నతి వద్దు అని తిరస్కరించిన వారి పేర్లు సీనియార్టీ లిస్టు నుంచి తొలగించాలని, అదేవిధంగా కొన్ని వ్యక్తిగత కారణాల వలన పదోన్నతి వద్దనుకునే వారి నుంచి నాట్ విల్లింగ్ తీసుకుని లిస్టులో నుంచి తొలగించాలన్నారు. దీనివలన జూనియర్ ఉపాధ్యాయులకు మరి కొంతమందికి పదోన్నతులు వచ్చే అవకాశం లభిస్తుందని విద్యాశాఖ అధికారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేతరి మల్లేష్, శీను, ప్రతాప్, శ్రీనివాస్, లక్ష్మణ్, రవి, అశోక్, రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహిళా మండలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య మహిళా మండలి నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఇటీవల ఆ సంఘ భవనంలో జరిగింది. నూతన కార్యవర్గంలో అధ్యక్షురాలుగా పైతర శీతల్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కొక్కొండ భాగ్యలక్ష్మి, కోశాధికారిగా కొండ పవిత్ర, ఉపాధ్యక్షులుగా ఇంగు జ్యోత్స్న, కొండ లక్ష్మి, టీ. ఉమారాణి, మొలుగు దివ్య, సంయుక్త కార్యదర్శిగా మద్దెల శైలజ, కోలావర్ విల్ప, బ్రాహ్మణపల్లి శ్రావణి, నిర్వహణ కార్యదర్శిగా చెన్న శృతి, కల్చరల్ కన్వీనర్ గాలి శోభారాణి, చెన్న వసంత, సలహాదారులుగా మామిడి మాధురి, బొంపల్లి సుష్మ, దోమకొండ కీర్తి శ్రీ, కార్యవర్గ సభ్యులుగా దివ్యశ్రీ, శిరీష, సవిత, జ్యోతి, పద్మావతి, కో ఆప్షన్ నెంబర్లుగా వర్ష, రమ, సౌమ్య, యమున, రజిత, వీరంతా నూతన కార్యవర్గానికి ఎన్నికయ్యారు.

# చికిత్స పొందుతున్న ఉద్యోగి కుటుంబానికి టీఎన్జీవోస్ ఆర్థిక సాయం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా తలకు గాయాలపాలై చికిత్స పొందుతున్న ఉద్యోగి రాజేందర్ కుటుంబానికి టీఎన్జీవో ఆధ్వర్యంలో రూ.80 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఎస్సీ సంక్షేమ హాస్టల్ కామారెడ్డి జిల్లా జుక్కల్ లో వసతిగృహ అధికారిగా విధులు నిర్వహిస్తూ రాజేందర్ ప్రమాదవశాత్తు ఈ నెల 6న జరిగిన ప్రమాదంలో తలకు బలమైన గాయాలైన కారణంగా నిజామాబాద్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రాజేందర్ ను జిల్లా వసతి గృహ అధికారులతో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ చికిత్స పొందుతున్న సదరు ఉద్యోగిని పరామర్శించి జిల్లా వసతిగృహ అధికారుల సహాయ సహకారాలతో సమకూర్చిన రూ.80వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు. కార్యక్రమంలో వీరితోపాటు వసతి గృహ అధికారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచందర్, టీఎన్జీవో జిల్లా జాయింట్ సెక్రెటరీ జాఫర్ హుస్సేన్, టీఎన్జీవో సిటీ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, వసతి గృహ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్, కార్యవర్గ సభ్యులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి వద్ద రైల్వే ట్రాక్‌పై ఇరుక్కున్న ట్రక్కు... నిలిచిపోయిన ట్రాఫిక్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి రైల్వే క్రాసింగ్ వద్ద శుక్రవారం భారీ ట్రక్కు ఒకటి ఇరుక్కుపోవడంతో బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది.రాజమండ్రి నుంచి గుజరాత్‌కు తరలిస్తున్న పెద్ద మర్రి చెట్టు,రైల్వేగేట్ పైన ఉన్న రాడ్‌కు తగలడంతో ట్రక్కు అక్కడే నిలిచి పోయింది.దీంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి.పోలీసులు వెంటనే స్పందించి ట్రక్కును తొలగించారు.భారీ వాహనాలు నిషేధం ఉన్న రూట్‌లో ప్రయాణించిన డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎడపల్లి పోలీసులు రూ.1000 జరిమానా విధించారు.




# జైపూర్ పోలీస్, జిల్లా షీ టీం ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల కేజీబివి లో శుక్రవారం జైపూర్ పోలీస్, జిల్లా షీ టీం ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినీలకు షీ టీం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం జిల్లా ఇంచార్జ్ ఎస్ఐ హైమ మాట్లాడుతూ, మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా కల్పించడం కోసమే షీ టీం పనిచేస్తుందని తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో ఉన్న షీ టీమ్, దాని ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, టి సేవ్ అప్లికేషన్ తదితర అంశాల గురించి, ఫోకో యాక్ట్, సోషల్ మీడియా, దాని పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో జైపూర్ ఏఎస్ఐ బాలయ్య, జిల్లా షీ టీమ్ కానిస్టేబుల్ లు శ్రావణ్, జ్యోతి, శ్రీలత, జైపూర్ పోలీస్ సిబ్బంది, పాఠశాల ఎస్ఓ ఫణిబాల, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
09-08-2025
5

# సింగరేణి లాభాలు ప్రకటించకపోవడం సరికాదు

**లాభాలు ప్రకటించకుంటే ఐక్య పోరాటాలకు సిద్ధం**

**లాభాలు ప్రకటించి, కార్మికులకు లాభాల వాటా చెల్లించాలి**

**సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



గత ఆర్థిక సంవత్సరం 2024-25 గడిచి నాలుగు నెలలు గడిచిన సింగరేణి యాజమాన్యం ఇప్పటికీ సింగరేణికి వచ్చినా లాభాలను కనీసం ప్రకటించకపోవడం సరికాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు తెలిపారు. సింగరేణికి వచ్చిన లాభాలు వెంటనే తెలియజేయాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా ఏరియాలో సైతం వివిధ గనులు, విభాగాలపై యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులచే సంతకాల సేకరణ నిర్వహించి, అనంతరం సింగరేణి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాసీపేట ఒకటి గని పై నిర్వహించిన కార్యక్రమానికి బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరుకాగా, కేకే 5 గని, ఏరియా వర్క్ షాప్ లో నిర్వహించిన కార్యక్రమానికి బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరం లాభాలను ప్రస్తావిస్తూ సింగరేణి సిఎండి ఒక ప్రకటనలో సుమారు 5 వేల కోట్ల పైచీలుకు లాభాలు వచ్చాయని, ఆడిట్ అనంతరం పూర్తి లాభాలు తెలుపుతామని తెలుపగా, ఆర్థిక సంవత్సరం గడిచి ఇప్పటికీ నాలుగు నెలలు అవుతున్న యాజమాన్యం నేటికీ లాభాలు ప్రకటించలేదని ఆరోపించారు. ప్రభుత్వం మారినా, గుర్తింపు సంఘం మారినా, లాభాల ప్రకటన తీరు మారడం లేదన్నారు. సింగరేణి సంస్థకు ఎన్ని లాభాలు వచ్చాయో చెప్పకుండా యాజమాన్యం మీనమేషాలు లెక్కించడంపై కార్మికులు ఇప్పటికే అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. యాజమాన్యం లాభాల పట్ల గుర్తింపు సంఘం గొప్పలు చెబుతూ, గతంలో తాము గెలిచినప్పుడు జూన్, జూలైలో ఇప్పించామని గొప్పలు చెప్పుకున్న నాయకులు నేడు గెలిచిన ఇప్పటికి కనీసం లాభాలు ప్రకటించకపోవడం వలన కార్మికులను తమ ప్రభావం కోల్పోతున్నారని సూచించారు. ప్రాతినిధ్య సంఘం ఎన్ని సార్లు వినతిపవిత్రాలు సమర్పించిన, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా, యాజమాన్యం లాభాలు చెప్పకుండా ఆలోచన చేస్తున్నదని, ప్రతిపక్షాల డిమాండ్ చేస్తున్న పట్టించుకోకపోవడం చూస్తుంటే కార్మిక సంఘాల ప్రభావం తగ్గించేలా ఉన్న లేబర్ కోడ్ లను పరోక్షంగా ఇందిరేని యాజమాన్యం అమలు చేస్తున్నట్లు అనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణికి వచ్చిన లాభం ప్రకటించకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని, ఐక్య పోరాటాలకు పిలుపునిచ్చి, ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. సింగరేణిలో పారిశ్రామిక అశాంతిని రేకెత్తించేలా ప్రభుత్వాలు, యాజమాన్యాలు కలిసి కుట్రలు పన్నుతున్నాయని, కార్మికుల్లో కార్మిక సంఘాల ప్రభావాన్ని తగ్గించడం సరైనది కాదన్నారు. గత ఆర్థిక సంవత్సరమే ఆలస్యం చేసి, సగం లాభాలు పక్కకు పెట్టడం వల్ల కార్మికులు నిరాశతో ఉన్నారని, మళ్ళీ అలాంటి పనులు చేయకుండా, సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలు ప్రకటించి, అందులో నుండి 35 శాతం లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ఆర్థిక సంవత్సరం పక్కకు పెట్టిన డబ్బులతో ఎంత మేరకు అభివృద్ధి చేశారో కార్మికులకు తెలిపాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దెబ్బటి తిరుపతి, నాగవల్లి శ్రీధర్, సంకె వెంకటేష్, చీకటి వంశీ, దొండ నవీన్, రామగిరి రామస్వామి, ఐలయ్య, అయిందాల శ్రీనివాస్, అలవాల సంజీవ్, సత్యనారాయణ, బేతి భరత్, బుద్దే సురేష్, ధనిశెట్టి సురేష్, నామాని సురేష్, విద్యాసాగర్, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ముందస్తుగా రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రాబోయే రెండు రోజులు పాఠశాలలకు సెలవులు కావడంతో, యాజమాన్యాలు ఒక రోజు ముందుగానే ఈవేడుకలను నిర్వహించాయి. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ సోదరులైన తోటి విద్యార్థుల చేతులకు రాఖీలు కట్టారు. ప్రేమ, అనురాగాలకు ప్రతీకగా నిలిచే ఈ రాఖీ పండుగ వాతావరణం పాఠశాలల్లో ఆనందంగా కనిపించింది. రాఖీ కట్టిన తర్వాత విద్యార్థులకు పాఠశాల యాజమాన్యాలు మిఠాయిలు పంపిణీ చేశాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయాలను, సంస్కృతిని విద్యార్థులకు తెలియజేసే విధంగా ఈ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని యాజమాన్యాలు తెలిపాయి.

## ఇంటింటికి బిజెపి కార్యక్రమం.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో బిజెపి జిల్లా కార్యదర్శి గంగోనిసంతోష్ ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కొత్తపల్లిగ్రామంలో గ్రామస్తులను, స్వయం సహాయక సంఘాల సభ్యులను కలిసి, నరేంద్రమోడీ బీజేపీ కేంద్రప్రభుత్వం చేస్తున్నటు వంటి కార్యకలాపాలను వివరించి, ఎంతవరకు ప్రజలకు అందు తున్నాయని తెలుకున్నారు. రాబోయే సంస్థాపన ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వీరితోపాటు మండల బీజేపీ ఉపాధ్యక్షులు కొత్తపల్లి హనుమంతు, మాజీ వార్డు మెంబర్లు రాం బాబు, రవి, కార్యకర్తలు, బాలరాజు, సాయికుమార్, రవి, మనోజ్, నరేష్, బాబురావు, గంగాధర్, భూమన్న, ప్రసాద్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా ఎడపల్లి మండలంలోని మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు, సత్యనారాయణ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ మహిళలు ఉదయాన్నే నిద్ర లేచి, తమ ఇళ్లను అందంగా అలంకరించారు. ముగ్గులతో వాకిళ్లను తీర్చిదిద్ది, కొత్త బట్టలు ధరించి పండగ వాతావరణాన్ని తీసుకువచ్చారు. మహిళలు తమ ఇళ్లలో పీఠాలను ఏర్పాటు చేసి, వాటిపై కొత్త బట్టలు పరిచి, వరలక్ష్మీ అమ్మవారి విగ్రహాన్ని, ప్రతిమలను ప్రతిష్టించారు. తమ కుటుంబ సభ్యుల క్షేమం, సుఖసంతోషాలు కోరుతూ భక్తి శ్రద్ధలతో వ్రతం ఆచరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి ఇష్టమైన వంటకాలతో నైవేద్యం సమర్పించారు. సాయంత్రంవేళ, మహిళలు ముత్తయిదువులను తమ ఇళ్లకు ఆహ్వానించి, పసుపు, కుంకుమ, శెనగలు, అరటిపండ్లతో కూడిన వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమాలలో మహిళలందరూ ఉత్సాహంగా పాల్గొని, తమ సంప్రదాయాలను, భక్తిని చాటుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా ఎడపల్లి మండలంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## స్కాలర్స్ హైస్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలు

**అన్న చెల్లెల అనుబంధమే రక్షా బంధన్ ప్ర ధానోపాధ్యాయుడు సత్యవీర్..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండలంలో గల స్కాలర్స్ హైస్కూల్ లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సత్యవీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హిందూ మత విశ్వాసాల ప్రకారం సోదర, సోదరీమణుల మధ్య ప్రేమాను రాగాలను పెంచే పండుగ రక్షాబంధన్ ప్రతి ఏటా శ్రావణమాసంలో పౌర్ణమి తితి నాడు వచ్చేదే ఈ రాఖీ పండుగ. రాఖీ, అంటే రక్షణ అనీ అర్థం. రక్షాబంధన్ లో రక్ష అంటే రక్షించడం, బంధన్ అంటే సూత్రం అనీ అర్థం. అందుకే ప్రతి ఒక్క సోదరిమని తన సోదరులకు రాఖీ (రక్షా బంధన్ )కడుతారు. రాఖీ పౌర్ణమి అనీ పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమా అనీ పిలుస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేతులకు ఒకరినొకరు రాఖీలు కడుతూ రక్షాబంధన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు రక్షాబంధన్...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా జరిగింది. అన్నదమ్ముల బంధానికి ప్రతీకగా చిన్నారులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకుని సోదర సోదరీమణుల అనుబంధాన్ని చాటారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి స్వయంగా తయారు చేసిన రాఖీలను వినియోగించడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలో ప్రిన్సిపాల్ లావణ్య మేడం తో పాటు ఉపాధ్యాయులు పద్మ, వీణ, తేజస్విని, సౌభాగ్య, సుష్మా, మౌనిక, సవిత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహం, ఉపాధ్యాయుల అంకిత భావం ఈ కార్యక్రమానికి మరింత అందం చేకూర్చాయి.

## అనాథ వృద్ధాశ్రమంలో ఘనంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం మోస్రా మండలం చింతకుంట అనాథ వృద్ధుల ఆశ్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ జన్మదిన వేడుకలను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆశ్రమ నిర్వాహకుడు కానిస్టేబుల్ చింతకుంట మోహన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## టైమ్స్ ఆఫ్ వార్తకు స్పందించిన విద్యుత్ అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్





టైమ్స్ ఆఫ్ వార్త
పెద్ద మల్లారెడ్డి సబ్ స్టేషన్‌లో
కరెంట్ కష్టాలు

బిక్కనూరు మండలం ,పెద్ద మల్లారెడ్డి సబ్ స్టేషన్‌లో కరెంటు కష్టాలు పట్టించుకో ని విద్యుత్ అధికారులు,, అనే వార్త కథనానికి గురువారం టైమ్స్ ఆఫ్ వార్త పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు పెద్ద మల్లారెడ్డి సబ్ స్టేషన్‌ను ఏడిఈ, సుదర్శన్ రెడ్డి, ఏఈ సంకీర్త్, సందర్శించి విద్యుత్ సిబ్బందితో సమీక్షించారు. సబ్ స్టేషన్‌లో నూతన పరికరాలు అమర్చే ప్రక్రియ వేగవంతంగా చేస్తామని తెలిపారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు సకాలంలో విద్యుత్ సరఫరా పునరుద్దించుకుంటే కఠిన చర్యను తీసుకుంటామన్నారు. గ్రామస్తులు టైమ్స్ ఆఫ్ వార్తకు కృతజ్ఞతలు తెలిపారు.

## పురుగుల మందు సేవించి, చికిత్స పొందుతూ మహిళా మృతి..




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం పులి కుచ్చ తాండ, చిన్న రాంపూర్ గ్రామం, బాన్సువాడ మండలం నివాసురాలైన కోల జప్పి బాయి భర్త సామ్య గత కొన్ని సంవత్సరాల నుండి మతిస్థిమితం కోల్పోయి ఇంట్లో ఎవరూ లేని సమయంలో గురువారం మధ్యాహ్నం సమయంలో పురుగుల మందు తాగి వాంతులు చేసుకొని ఇంట్లో ఉండగా సాయంత్రం ఐదు గంటల సమయంలో అతని కొడుకు అయినా కోల రాజేష్ పొలం నుండి ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో గడ్డి మందు వాసన రావడంతో ఇంటి లోపలికి వెళ్లి చూడగా అక్కడ మృతురాలు వాంతులు చేసుకొని ఉండగా ఆమె పక్కనే అతని కొడుకు గడ్డి మందు డబ్బా ఉండడం చూసి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి బాన్సువాడకు తరలించినాడు. అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్ జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా శుక్రవారం నాడు ఉదయం 9 గంటల ఐదు నిమిషాల సమయంలో చికిత్స పొందుతూ చనిపోయినది అని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకుని ,దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

## సోదరభావానికి ప్రతీక రాఖీ పండుగ..

**తహసీల్దార్ విట్టల్..**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ మండల ప్రజలకు తహసీల్దార్ విట్టల్ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకునే ఈ పండుగ సోదరభావానికి ప్రతీక అని ఆయన అన్నారు. ఆడబిడ్డలు తమ అన్నాదమ్ములకు అనురాగంతో రాఖీ కట్టడం గొప్ప సాంప్రదాయమని, ఇది అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ఆత్మీయ బంధాన్ని చాటుతుందని పేర్కొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని రామ్ లక్ష్మణ్ పల్లి, రాంపూర్ గడ్డ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ సాయికుమార్ డాక్టర్ గౌతమి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించామని పంపిణీ చేసినట్లు వారు పేర్కొన్నారు. జ్వరం వాంతులు విరేచనాలు తదితర సమస్యలతో బాధపడుతున్న వారు వైద్య సేవలు పొందాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ ఎల్లేశం, ఏఎన్ఎం జయసుధ, ఆశా వర్కర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
09-08-2025


# సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి తో కలిసి సందర్శించి, మందుల నిల్వలు, వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరం అయిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. అనంతరం బొప్పారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధి పొందిన వారు ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని, నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన అంచనా ప్రతిపాదనలను సిద్ధం చేసి, అందించాలన్నారు. గ్రామంలో పర్యటించి, పారిశుధ్యం, త్రాగునీరు అంశాలను పరిశీలించి, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేయాలని, వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా త్రాగు నీటిని కాచి చల్లార్చి వడపోసి త్రాగే విధంగా ప్రజలకు వివరించాలన్నారు. గ్రామంలో ఇంటింటిని సందర్శించి, జ్వర పీడితులను గుర్తించి తగు వైద్య సేవలు అందించాలని తెలిపారు. సర్వాయిపేట గ్రామంలో పర్యటించి, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా వ్యవస్థను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల తహశీల్దార్ రాఘవేంద్ర తో కలిసి సందర్శించి, వంటశాల, తరగతి గదులు, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, మూత్రశాలలు, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీకి తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు వినియోగించాలని సూచించారు. 6, 7 తరగతుల విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టు బోధించి, పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ఆహారం నాణ్యత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చేలా వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.



మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. భూభారతి రెవెన్యూ సదస్సులో అందిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి, పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి, నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గాంధారిలో నూతన ఆలయ నిర్మాణానికి విరాళం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ జగదంబ మాత శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయానికి ఆర్థిక సహాయం వెల్లువెత్తుతోంది. ఈ ఆలయ నిర్మాణానికి మాజీ చైర్మన్ దేవిసింగ్ కుమారుడు దర్బార్ కిరాణా షాప్ యజమాని అయిన మాతురా లాభనా తరపున రూ. 11,001 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ శంకర్ నాయక్ మాట్లాడుతూ, ఆలయ నిర్మాణానికి సహకరించిన వారిని అభినందించారు."శ్రీ జగదంబ దేవి, శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని మేము కోరుకుంటున్నాము" అని శంకర్ నాయక్ అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్, లవణ యూత్ మండల్ అధ్యక్షుడు మరియు మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బస్సి రవీందర్, చందు, హరి, మోతి, దౌలత్ రామ్, వెంకట్ మేస్త్రి మరియు ఇతర భక్తులు కూడా పాల్గొన్నారు. నూతన ఆలయ నిర్మాణం వేగంగా సాగుతోంది, భక్తుల నుంచి మరింత సహకారం లభిస్తుందని ఆలయ కమిటీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్కేపీ సీఎస్పీ లో బీసీ సంఘం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి ఏరియాలోని ఆర్కేపీ సీఎస్పీ లో బీసీ సంఘాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో సంఘాన్ని ఏర్పాటు చేయడంతో పాటు సంఘం అధ్యక్షుడిగా మండల శ్రీనివాస్, కార్యదర్శిగా కోల చంద్రమోహన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, చంద్రమోహన్ లు మాట్లాడుతూ, సింగరేణిలో బీసీల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, ఎజెండాగా బీసీ సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా బీసీ ఉద్యమంలో సైతం పాలుపంచుకుంటామని తెలిపారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా మండల శ్రీనివాస్, కోల చంద్రమోహన్ లతో పాటు గౌరవాధ్యక్షుడిగా నల్వాల సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా బీరం రాజయ్య, సహాయ కార్యదర్శిగా గుజ్జ సతీష్, కోశాధికారిగా కృష్ణస్వామి, ప్రచార కార్యదర్శిగా జే శ్రీనివాస్, సభ్యులుగా శ్రీధర్ రావు, ఈగ కనకయ్య, శ్రావణ్, జహీర్, మహిళా నాయకులుగా ఆవుల మల్లమ్మ, అనిత లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో సిఎస్పి బిసి సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి రాఖీ కట్టిన బ్రహ్మ కుమారీస్

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్/కామారెడ్డి



కామారెడ్డి పట్టణంలోని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో రక్షాబంధన్ పండుగ సందర్భ ంగా బ్రహ్మకుమారి జయ, బ్రహ్మ కుమారీస్,టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కి రాఖీ కట్టారు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ,రాఖీ పండగ అన్నా చెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతికగా రాఖీ పండుగ నిలుస్తుంది అని తెలిపారు. ఆడపడుచులు తమ సోదరులకు రాఖీ కట్టి ,మేము మీకు రక్ష ,మాకు మీరు రక్షా, అనే నినాదాన్ని చాటుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో,కామారెడ్డి పట్టణ మాజీ కౌన్సిలర్లు, పంపరి లతా శ్రీనివాస్, పిడుగు మమతా సాయిబాబా, జూలూరి సుధాకర్, రంగా రమేష్, అనిల్, బ్రహ్మ కుమారీస్ ,గంగా, కవిత, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ, వరి పొలాల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం రోజున వ్యవసాయ అధికారి రాజలింగం ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిబంధనల మేరకు ధరలకే ఎరువులు విక్రయించాలని దుకాణదారులకు సూచించారు. అనంతరం, ఆయన ఏఈఓలతో కలిసి రాంపూర్ గడ్డలోని వరి పొలాలను సందర్శించారు. వరి పొలాల్లోని వ్యాధులను పరిశీలించి, వాటి నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని రైతులకు సలహా ఇచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన డిపిఓ మురళి

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గాంధారి మండలంలోని నేరల్ తండా, నేరల్, కాయితీ తాండ, గుడి వెనుక తాండ లలో డీపీఓ మురళి శుక్రవారం పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు ఇంకా పూర్తి చేయని లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తిచేసి పథకం ప్రయోజనాలను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీఓ లక్ష్మీనారాయణ, ఏపీఎం ప్రసన్నకుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీల వాల్ పోస్టర్లు విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఏరియా లోని ఏరియా జిఎం కార్యాలయంలో శుక్రవారం రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్షిప్ పోటీల వాల్ పోస్టర్లను ఏరియా జిఎం జి దేవేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆగస్టు 31న పట్టణం లోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఆత్మరక్షణ ఎంతో ముఖ్యమని, విద్యార్థులందరూ ఈ మార్షల్ ఆర్ట్స్ ను నేర్చుకోవాలని, దానికి తగ్గట్టుగా విద్యార్థుల అభిరుచి మేరకు తల్లిదండ్రులు సైతం వారి పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ సంయుక్త కార్యదర్శి మిట్ట సూర్యనారాయణ, జిల్లా కుంగ్ ఫూ అసోసియేషన్ అధ్యక్షుడు హరికృష్ణ, కార్యదర్శి రవి రామ్మోహన్, ఆల్ స్టేట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ఉ పాధ్యక్షుడు సరీష్, ఉపాధ్యక్షురాలు నాగలక్ష్మి లు పాల్గొన్నారు.

## బిక్కనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద బస్సులు ఆపాలి

టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్




బిక్కనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అన్ని బస్సులు ఆపాలని కళాశాల పూర్వ విద్యార్థి బద్రి కోరారు. కళాశాలకు వచ్చే విద్యార్థులు బస్సుల కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం బస్సులు స్థానిక చౌరస్తా వద్ద ఆగుతున్నాయి. దీనివల్ల విద్యార్థులు కిలోమీటరు దూరం నడవాల్సి వస్తుందన్నారు. కళాశాల వద్ద రిక్వెస్ట్ స్టాప్, ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కళాశాలతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఉన్న ప్రజలకు కూడా ఇబ్బందులు పడుతున్నారు. కావున దీనిపై కామారెడ్డిడిఎం, వెంటనే స్పందించి బస్సు ఆపగలరనికోరుచున్నారు

## సైబర్ వలలో పడి రూ.లక్ష పోగొట్టుకున్న యువకుడు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఆంజనేయులు సూచనలు

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండలంలోని గండివేట్ తాండాకు చెందిన సభావాత్ అనిల్ అనే యువకుడు సైబర్ మోసగాళ్ల వలలో చిక్కి రూ. 1,08,816 కోల్పోయాడు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని ఆశ చూపిన సైబర్ నేరగాళ్లు, వాట్సాప్ ద్వారా పరిచయమై అనిల్‌ను మోసగించారు.గుర్తు తెలియని వ్యక్తి పంపిన లింక్‌పై నమ్మకంతో, ఆన్‌లైన్‌లో కొంత డబ్బు పెట్టుబడి పెట్టాడు. అయితే, అతని ఖాతా నుంచి మొత్తం రూ.1,08,816ను సైబర్ నేరగాళ్లు దోచుకున్నారు. ఈ మోసాన్ని గుర్తించిన అనిల్ వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి, అనంతరం గాంధారి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.ఈ ఘటనపై స్పందించిన గాంధారి ఎస్.ఐ. ఆంజనేయులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ వాడే వారు అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫేక్ యాప్‌లు, లింకులను ఓపెన్ చేయవద్దని ఆయన సూచించారు.

## గాంధారిలో స్టేడియానికి స్థలానికి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలానికి మినీ స్టేడియానికి గాంధారి మండల కేంద్రంలో 5 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని గాంధారి మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని మినీ క్రీడా మైదానానికి సంబంధించి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావుకు గాంధారి మండల ప్రజల తరపున. యువజన సంఘాల తరపున క్రీడాకారుల తరపున గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఇంటింటా వరలక్ష్మి పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్/కామారెడ్డి

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 12 వ విద్యుత్ నగర్ కాలనీ దేవుని పల్లి గ్రామంలో ఇంటింటా స్త్రీలు శ్రావణ శుక్రవారం ఘనంగా వర లక్ష్మి ని పూజించి ,నానా పెట్టిన శనిగెలు, అరటి పళ్ళు, బూరెలు, పసుపు బొట్టు వహీనంగా ఇచ్చుకున్నారు.వ్రత కథ చెప్పుకొని తమ కోరికలు తీర్చమని వేడుకున్నారు. ఇందులో అంగన్వాడీ టీచర్ ఉమారాణి, శేషారావు తో పాటు సుష్మ,హరిత మొదలగు వారు పాల్గొన్నారు.

## ఉప ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

### చేసిన మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్..

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శుక్రవారం గ్రామంలోని1వ ఉప కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ ,ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఉపకేంద్రంలో అందుతున్న సేవలను గురించి స్పెషల్ ఆఫీసర్ అడిగి తెలుసుకున్నారు.ఏ ,ఏ పరీక్షలు చేస్తున్నారని ,మందు లు ఎంత మేరకు నిలువ ఉంటున్నాయని ,రోజు ఎంత మంది రోగులు పరీక్ష నిమిత్తం వస్తున్నారన్న విషయాలను ఏ,ఎన్ఎం శ్యామల అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య ఉపాధ్యాయ కేంద్రంలోని ప్రతి గదిని పరిశీలించి మందుల స్టోర్ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు .ఏఎన్ఎం ను ఆశలను వెంటబెట్టుకొని కార్యక్రమం లో ఈరోజు జరిగే ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు.ప్రతి ఇంటి యజమాని బాధ్యతతో ఉండి ఇంటి పరిసర ప్రాంతాలను వారానికి ఒకసారి శుభ్రపరచుకొని కుండీలలో నీరు నిలవ లేకుండా చూసుకొని మళ్లీ ఆరిన తర్వాత వాటిని నీటితో నింపుకోవాలని తద్వారా ఈ సీజన్లో వచ్చే విషపూరిత జ్వరాలు నుండి బయటపడచ్చని ఆయన తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి హేమిమా, మండల విస్తరణ అధికారి వెంకటరమణ ,మండలంలోని ఉపకేంద్రాలలో ఇస్తున్న అవగాహన సదస్సుల వల్ల ప్రజలు అప్రమత్తం చేస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
09-08-2025


# వాస్తవ లాభాలు ప్రకటించి, కార్మికులకు లాభాల వాటా చెల్లించాలి

## లాభాలు ప్రకటించకుంటే ఐక్య పోరాటాలకు సిద్ధం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



గత ఆర్థిక సంవత్సరం 2024-25 గడిచి నాలుగు నెలలు గడిచిన సింగరేణి యాజమాన్యం ఇప్పటికీ సింగరేణికి వచ్చినా లాభాలను కనీసం ప్రకటించకపోవడం సరికాదని, వెంటనే సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి, అందులో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) శ్రీరాంపూర్ బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్ జోరుక వెంకటేష్ లు తెలిపారు. సింగరేణికి వచ్చిన లాభాలు వెంటనే తెలియజేయాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటేక్ గనిపై యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులచే సంతకాల సేకరణ నిర్వహించి, అనంతరం సింగరేణి అధికారులకు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు చంద్రశేఖర్, వెంకటేష్ లు మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరం లాభాలను ప్రస్తావిస్తూ సింగరేణి సిఎండి ఒక ప్రకటనలో సుమారు 5 వేల కోట్ల పైచీలుకు లాభాలు వచ్చాయని, ఆడిట్ అనంతరం పూర్తి లాభాలు తెలుపుతామని తెలుపగా, ఆర్థిక సంవత్సరం గడిచి ఇప్పటికీ నాలుగు నెలలు అవుతున్న యాజమాన్యం నేటికీ లాభాలు ప్రకటించలేదని ఆరోపించారు. ప్రభుత్వం మారినా, గుర్తింపు సంఘం మారినా, లాభాల ప్రకటన తీరు మారడం లేదన్నారు. సింగరేణి సంస్థకు ఎన్ని లాభాలు వచ్చాయో చెప్పకుండా యాజమాన్యం మీనమేషాలు లెక్కించడంపై కార్మికులు ఇప్పటికే అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణికి వచ్చిన లాభం ప్రకటించకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని, ఐక్య పోరాటాలకు పిలుపునిచ్చి, ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. గత ఆర్థిక సంవత్సరమే ఆలస్యం చేసి, సగం లాభాలు పక్కకు పెట్టడం వల్ల కార్మికులు నిరాశతో ఉన్నారని, మళ్ళీ అలాంటి పనులు చేయకుండా, సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలు ప్రకటించి, అందులో నుండి 35 శాతం లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ఆర్థిక సంవత్సరం పక్కకు పెట్టిన డబ్బులతో ఎంత మేరకు అభివృద్ధి చేశారో కార్మికులకు తెలిపాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గని పిట్ కార్యదర్శి పేరుక సదానందం, నాయకులు ముచ్చకుర్తి రమేష్, ప్రతాప్, తెల్లం పుల్లారావు, రాజయ్య, లింగమూర్తి, అభిలాష్, తిరుపతి, సురేందర్, యూనియన్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# బిజెపి అనుబంధ సంఘంగా మారిన కేంద్ర ఎన్నికల కమిషన్

## సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




కేంద్ర ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా పనిచేయాల్సి ఉండగా, బిజెపి అనుబంధ సంఘంగా మారిపోయిందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి ఆరోపించారు. సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ, త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని తెలిసిన బిజెపి మోడీ ప్రభుత్వం అక్కడ అధికారాన్ని నిలుపుకోవడం కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ పై ఒత్తిడి తెచ్చి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న ప్రజల ఓట్లను సుమారు 60 లక్షల తొలగించడం జరిగిందని, వెంటనే తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. బిజెపికి అధికారం తప్ప ప్రజాస్వామ్యం అంటే నచ్చడం లేదని, ఎన్ని అడ్డదారులైన తొక్కి, అధికారంలోకి రావాలని ప్రయత్నాలు తప్ప, ప్రజాస్వామ్యబద్ధంగా గెలవాలనే చిత్తశుద్ధికి లేదని విమర్శించారు. ఇప్పటికే మహారాష్ట్ర, గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో అడ్డదారుల్లో అధికారంలోకి రావడం జరిగిందని ఆరోపించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో 18 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తే, మనుస్మృతి ని రాజ్యాంగ భావిస్తున్న బిజెపి ఓటు హక్కును రద్దు చేస్తుందని విమర్శించారు. భవిష్యత్తులో జరిగే ప్రతి ఎన్నికల్లో బిజెపి ఇలాంటి నీచమైన పనులు చేయడానికి అవకాశాలు ఉన్నాయని, రాష్ట్రంలో సైతం ఇదే అమలు జరిపే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక పరిపాలనను విరమించుకోవాలని సూచించారు. అదేవిధంగా కేంద్ర ఎన్నికల కమిషన్ బిజెపి కమిషన్ గా కాకుండా దేశ ప్రజల కమిషన్ గా ఉండాలన్నారు. బిజెపి ఎన్నికల కమిషన్ కు రాబోయే కాలంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమసా ప్రకాష్, నాయకులు దుంపల రంజిత్ కుమార్, కె ప్రేమ్ కుమార్, దాసరి రాజేశ్వరి, జయరావు, బి కుమారస్వామి, ఈ రాజేందర్ లు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

## సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి డిమాండ్.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ప్రజా ప్రభుత్వంలో పెద్దపెద్ద భూస్వాములకు ఇందిరమ్మ ఇందిరమ్మ ఇల్లు ఇస్తే మరి నిరుపేద అర్హులైన వారి పరిస్థితి ఏంటని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం మండల పరిధిలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దు చేయాలని, కమిటీలు ఏర్పాటు చేయడం వల్ల మేము చెప్పిందే వేదమని గ్రామాలలో అరాచకాలు సృష్టిస్తూ తమ పార్టీ కండువా కప్పుకుంటేనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామంటూ ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిరుపేదలు వికలాంగులు వృద్ధులు అనేకమంది అర్హులైన నిరుపేదలు ఇంద్రమ్మ ఇల్లు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. అంతేకాదు ఇందిరమ్మ కమిటీలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని గ్రామాలలో 10 ఎకరాలు భూమున్న భూస్వామికి కూడా నాగులవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ నాయకులకి ఉందని అలా ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇల్లు తీసుకునే వ్యక్తి కాంగ్రెస్ నాయకుడు అయి ఉండాలి తప్ప, మిగతా రాజకీయాలకి అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం విఫలమైతుందని తెలిపారు. ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందుతాయని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు విక్రమార్క గ్రామాలలో ఏం జరుగుతుందో తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాలలో నాయకత్వం ఇందిరమ్మ కమిటీలు కలిసి అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేస్తుంటే కనీసం ఆరా తీయలేని నాయకులు చర్యలు తీసుకోలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి గ్రామాలలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని అర్హులైన నీరు పేదలకు ఇల్లు ఇవ్వాలని ఆయన తెలిపారు కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు దేశ బోయిన ఉపేందర్ గడ్డం కోటేశ్వరరావు లింగం కోటేశ్వరరావు ఆలస్యం రవి తోటకూరి వెంకట నరసయ్య పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లి రేకు పాయింట్ నందు జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య.




టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

పందిళ్ళపల్లి రేకు పాయింట్ నందు జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య మరియు రేకు పాయింట్ ఆఫీసర్ టెక్నికల్ ఏవో పవన్ కుమార్ యూరియా రేకు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. యూరియా 3001 టన్నులు రావడం జరిగింది .దీనిని డిస్ట్రిబ్యూషన్ లో భాగంగా ఖమ్మం జిల్లాకు 1501 టన్నులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 1400 టన్నులు ,ఖమ్మం కు100 టన్నులు పంపించడం జరిగింది.

# ఆదివాసి దినోత్సవ సభను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఆర్యవైశ్య భవన్లో శనివారం నిర్వహించూ ఆదివాసి దినోత్సవ సభకు ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని జిల్లా ఆదివాసీ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఆదివాసి నాయకుడు మద్ది రాంచందర్ విగ్రహం వద్ద సభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం నాయకులు పెద్ది భార్గవ్, గంట సత్యం, బైరినే లక్ష్మణ్, లౌడం రాజ్ కుమార్, మేషినేని అరుణ్ కుమార్, పాలమాకుల భీంసేన్, పల్లె పృథ్వీరాజ్, పూజారి అరుణ్, కృష్ణ, మల్లేష్ లు పాల్గొన్నారు.

# వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణం,మండలంలో వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు.శ్రావణమాసంలో వచ్చే రెండవ శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం అనాధిగా వస్తున్న ఆనవాయితి.శుక్రవారం ఉదయాన్నే ఇంటిల్లిపాది నిద్రలేచి, తలస్నాన మాడి,సాంప్రదాయ నూతన వస్త్రాలు ధరించి,పూజామందిరాలను అలంకరించుకొని,అనంతరం లక్ష్మీదేవి విగ్రహాన్ని నిలుపుకొని, సుంగధ పరిమళ ద్రవ్యాలను ఉంచి, సువాసనలు వెదజల్లే పూలచే అమ్మవారిని అలంకరించుకొని, కలశాన్ని ఏర్పాటుచేసి, అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా అమ్మవారికి వివిధ రకాలైన మధురమైన పదార్థాలు,పండ్లను నైవేద్యంగా సమర్పించారు.పూజానంతరం చుట్టుపక్కల గల బంధుమిత్రులను,ముత్తైదువులను ఆహ్వానించి, వారిచే ఆశీస్సులు తీసుకొని,వాయినలు అందజేశారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పట్టణంలోని అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వరలక్ష్మీ వ్రతాన్ని పుర్కరించుకుని పలు ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఆలయాల్లో జరిగిన సామూహిక వ్రతాల్లో మహిళలు, భక్తులు పాల్గొని,తరించిపోయారు.వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తే సకల సౌభాగ్యాలు, శుభాలు కలుగుతాయని, దీర్ఘసుమంగళిగా వర్ధిల్లవచ్చునని ముత్తైదువుల విశ్వాసం. దీంతో వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తి భావంతో ఉదయం ఇంటివద్ద ముగించుకొని, సాయంత్రం మహిళలంతా ఆలయాలకు చేరుకోవడంతో భక్తులతో ఆలయాలు కిక్కిరిసి పోయాయి. పట్టణంలోని పలు ప్రముఖ దేవాలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. బురదగూడెం త్రిశక్తి అష్టలక్ష్మి మహంకాళి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏర్పాట్లు మహిళలను,భక్తులను మంత్రముగ్ధులను చేస్తూ,వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయంలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రతంలో సుమారు 1000 మంది దంపతులు పాల్గొన్నారు. స్థానిక కేకే 1 సిఎస్పి సమీపంలోని దుర్గ మాత ఆలయంలో సైతం వరలక్ష్మీ వ్రత వేడుకలు వైభవంగా నిర్వహించారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. కోట రాంబాబు



టైమ్స్ ఆఫ్ వార్త మధిర

మధిర మండలం నాగవరప్పాడు గ్రామంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కృషితో ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా మంజూరు అయిన సిసి రోడ్డుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో బురద లేని అంతర్గత రోడ్లు పూర్తి చేయడమే ధ్యేయంగా పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఎంపీ లాడ్స్ ద్వారా రోడ్లుకు నిధులు మంజూరు చేస్తున్నారని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశార. కార్యక్రమంలో టాక్స్ చైర్మన్ కటికల సీతారాంరెడ్డి, టి ఏ సి మెంబర్ అమరవాది సత్యనారాయణ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్, న్యాయవాది చావలి రామరాజు, బాధా కృష్ణారెడ్డి, కపిలవాయి సత్యనారాయణ రాజు, అక్కినపల్లి నాగేశ్వరరావు, చిలకా సత్యం, కాశీ కోటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లపోతుల లక్ష్మయ్య, తోక వెంకయ్య, కోట అచ్చయ్య, భీమనబోయిన సత్యనారాయణ, వెంకటనర్సయ్య, మోదుగు రాజశేఖర్, మోరుబోయిన కృష్ణ, చావలి నాగేశ్వరావు, చావలి శ్రీనివాసరావు, తోకా రామారావు, జింకల ఆంజనేయులు, ఆదం, పుట్టా జయరాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ దేవేందర్ తల్లి ఇటీవల మరణించగా గురువారం దేవేందర్ నివాసంలో పట్టణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షుడు మొయ్య రాంబాబు మాట్లాడుతూ, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో దేవేందర్ కుటుంబానికి 50 కిలోల బియ్యం, రెండు వేల రూపాయల నగదును అందజేయడం జరిగిందని తెలిపారు. కొంతమంది కావాలని పని కట్టుకొని ఆటో యూనియన్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అది మానుకోవాలని సూచించారు. ఆటో యూనియన్ కార్మికుల పట్ల ఎప్పుడు నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. అందరూ ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సదానందం యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సిబిఐకి అప్పగించాలి: బండి సంజయ్

హైదరాబాద్: సిఎం రేవంత్ రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్ కుమ్మక్కయ్యారని బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కెసిఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి క్లీన్ చిట్ ఇచ్చారని అన్నారు. హైదరాబాద్ దిల్ కుష్ అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన తదుపరి బండి మీడియాతో మాట్లాడుతూ.. ట్యాపింగ్ కేసు విచారణ సిబిఐకి ఇవ్వాలని, ఈ సిట్ కు అధికారాలు లేవని, ఈ విచారణతో ఏమీ జరగదని విమర్శించారు. రాష్ట్రానికి సిబిఐ రావొద్దని కెసిఆర్ ప్రభుత్వం ఆర్డర్ వేసిందని, రాష్ట్రానికి సిబిఐ రాకకు జివొ అడ్డంకిగా ఉందని తెలియజేశారు. ట్యాపింగ్ కేసు విచారణను రేవంత్ రెడ్డే సిబిఐకి అప్పగించాలని సూచించారు. కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, సంతోష్ తప్ప అందరి ఫోన్లు ట్యాప్ అయ్యాయని, కెసిఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసిందని ధ్వజమెత్తారు. కెసిఆర్ కు బంధాలతో సంబంధం లేదని, కెసిఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారని,కెసిఆర్ కుమార్తె, అల్లుడిని కూడా విచారణకు పిలవాలని (%ఝశ్రీశ్రీ ఱఅనబఱతీఎ%) అన్నారు. తనవి, తన కుటుంబ సభ్యులు, సిబ్బంది ఫోన్లు ట్యాప్ చేశారని, భార్యాభర్తల ఫోన్లు కూడా ట్యాప్ చేసి విన్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి, హరీశ్ రావు, బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని మండిపడ్డారు. కెటిఆర్ తన సొంత అవసరాల కోసం ఎస్ఐబిని అడ్డాగా మార్చారని ఎద్దేవా చేశారు. లీడర్లు, లాయర్లు, వ్యాపారులు, నటుల ఫోన్లు ట్యాప్ చేశారని, ఒయూ ప్రొఫెసర్ల ఫోన్లు, కూడా ట్యాప్ చేశారని, అన్నారు. పేపరు లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ ట్యాప్ చేశారని బండి సంజయ్ పేర్కొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
09-08-2025



# వర్షాలతోఎటువంటి సమస్యలు వచ్చినా మా కార్యాలయంలో సంప్రదించాలి

**ఆల్విన్ కాలనీ డివిజన్ లోని పలు సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షానికి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కొన్ని కాలనీ లలో వరద నీరు వచ్చి ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఆల్విన్ కాలనీ ఫేస్ 2, ధరణి నగర్, ఎన్టీఆర్ నగర్, ఎల్లమ్మబండ మొదలగు కాలనీ లలో పర్యటించి జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో వరద నీరును తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేయడం జరుగుతుందన్నారు. అకాల వర్షాలతో ఎటువంటి ఇబ్బందులు కలిగినా,(ఎలక్ట్రికల్, రోడ్లు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , జీహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్పొరేటర్ కాలనీ లలో పర్యటిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నారో లేదో అని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో గృహిణులు వండిన అన్నం నాణ్యతను కార్పొరేటర్ పరిశీలించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, పోశెట్టిగౌడ్, ఖాజా, ఖలీమ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు...

# బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బిజెపి

**రిజర్వేషన్ల సాధనకై ఆగస్టు 15న ధర్నా**

**మద్దతు తెలిపిన పలు సంఘాలు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




రాష్ట్రంలో బీసీలకు తీవ్ర అన్యాయం చేయడానికే బీసీ రిజర్వేషన్ బిల్లుకు మతం రంగు పూసి, బిజెపి నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం అడ్డుకోవడం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి ఆరోపించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, బిజెపి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఒక్క తీరుగా, అధికారంలో లేని తెలంగాణ రాష్ట్రంలో మరొక తీరుగా వ్యవహరిస్తూ, తన ద్వంద వైఖరిని చూపుతుందని విమర్శించారు. రాష్ట్రంలో బీసీలను అట్టడుగు స్థానంలో ఉంచాలనే కుటీల బుద్ధితో బిజెపి వ్యవహరిస్తుందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల సాధనకై ఆగస్టు 10న సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించు ధర్నా కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో సైతం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు, బిసి వాదులు హాజరై, విజయవంతం చేసి, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా సిపిఎం ధర్నా కార్యక్రమానికి పలు సంఘాలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమసా ప్రకాష్, ఐఆర్పిపి రాష్ట్ర నాయకులు కామిల్లా జయరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కే ప్రేమ్ కుమార్, శ్రామిక మహిళా జిల్లా నాయకురాలు దాసరి రాజేశ్వరి, బిసి సామాజి సంఘాల నాయకులు తాడూరి పోశం, వేముల వీరస్వామి, కిషన్ రావు, కుమార్, రాజేందర్, కుమార్ స్వామి లు పాల్గొన్నారు.

# అమృత్ 2.0 పథకంతో త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకు నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి, త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు పట్టణంలో కొనసాగుతున్న అమృత్ 2.0 నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ తో త్రాగునీటిని అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రజలకు ఎలాంటి నీటి సమస్య లేకుండా అమృత్ 2.0 పథకంలో త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. జిల్లాలోని బెల్లంపల్లి వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలు, ప్రయాణీకుల రక్షణ గురించి నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసిపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఏసిపి ఏ రవికుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రోడ్డు ప్రయాణాలు చేసేప్పుడు మద్యం తాగి వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్ లో వెళ్లవద్దని, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం లాంటివి చేయవద్దని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదలకు గురికాకుండా తప్పనిసరిగా పాటించవలసిన ట్రాఫిక్ నియమాలను వివరించారు. ప్రతి ఒక్కరూ సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# షూటింగ్‌లు ఆపండి

హైదరాబాద్ : తెలుగు చిత్ర పరిశ్రమలో నిర్మాతలు సినిమా షూటింగ్‌లను ఆపివేయాలని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టిఎఫ్‌సిసి) కీలక నిర్ణయం తీసుకుంది. సినిమా షూటింగ్‌లను ఎక్కడికక్కడ నిలిపివేయాలని నిర్మాతలకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. సినిమా కార్మికుల వేతనాల పెంపు అంశంపై నిర్మాతలు, ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరుగుతున్న చర్చలు ఇంకా ఓ కొలిక్కి రాలేదు. దీంతో నిర్మాతలను షూటింగ్‌లను ఆపివేయాలంటూ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఎలాంటి చిత్రీకరణలు చేయొద్దని నిర్మాతలకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఫిల్మ్ ఫెడరేషన్ యూనియన్లతో ఎవరూ సంప్రదింపులు చేయొద్దని తెలిపింది. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్%ా% కార్మికుల వేతనాలను 30 శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 4నుంచి సమ్మెకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ డిమాండ్‌ను నిర్మాతల మండలి అంగీకరించకపోవడంతో, షూటింగ్‌లను నిలిపివేయాలని కార్మికులు నిర్ణయించారు.

# అమ్మవార్ల దయతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలి

**శ్రీ నల్ల పోచమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



బాలానగర్ డివిజన్ ఇంద్రానగర్ లో శ్రీ నల్ల పోచమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం వేద మంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయని సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరగగా, పుణ్యాహవచనం, అభిషేకాలు, హోమాలు, శాంతి పాఠాలతో ఆలయం ఆధ్యాత్మికతతో మార్మోగింది. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపదల నుండి ఆదుకునే అమ్మవార్ల అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. గ్రామానికి పునాది బొడ్రాయి అని, పూర్వ కాలం నుండి బొడ్రాయికి ఎంతో ప్రతిష్ట ఉందన్నారు. ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, గోవు అరుణ వెంకట్ రెడ్డి దంపతులు, దేవాలయ కమిటీ చైర్మన్ అత్తికారి మల్లేష్, తిరుపతయ్య, రాము, గిరి సాగర్, శేఖర్ రెడ్డి, అర్జున్, రాజు, సురేందర్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# కళాశాల గోడ దూకిన నిందితుల అరెస్టు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలోని బెల్లంపల్లి మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల విద్యాలయ ప్రహరీ గోడను దూకి, విద్యార్థినీలను ఉద్దేశించి అసభ్య పదజాలం ఉపయోగించిన నిందితులపై కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకోవడం జరిగిందని జరిగిందని తాళ్ల గురజాల ఎస్ఐ బి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గురుకుల కళాశాల ప్రాంగణంలోకి ఆగస్టు 6న అర్ధరాత్రి నలుగురు వ్యక్తులు గోడ దూకి వచ్చారని అందిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు చేపట్టగా, బెల్లంపల్లి మండలానికి చెందిన కోనూరు కిరణ్, దుగుట సంజయ్, కొంజన కిరణ్, గొల్లపల్లి కిరణ్ అను నలుగురిని అదుపు తీసుకోవడం జరిగిందన్నారు. వీరు ఆగస్టు 6న అర్ధరాత్రి తాగిన మైకంలో కోనూరు కిరణ్, సంజయ్ లు ఇద్దరు కళాశాల ప్రహరీ గోడ దూకి, గోడ పక్కనగల చెట్టు వద్ద నిలబడి ఉండగా, మిగతావారు గోడపై నిలబడి ఉండి, విద్యార్థినీలను ఉద్దేశించి అసభ్య పదజాల ఉపయోగించి మాట్లాడడం జరిగిందని, అప్రమత్తమైన కళాశాల వాచ్ ఉమెన్ వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా గోడ దూకి పారిపోయారని తెలిపారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ చేసిన ఫిర్యాదు మేరకు నలుగురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఇటువంటి సంఘటన నివారించేందుకు రాత్రి సమయంలో గస్తీ పాట్రోలింగ్ ముమ్మరం చేయడం జరిగిందని, ఇటువంటి చర్యలకు ఎవరు పాల్పడిన, రాత్రి సమయంలో అనుమానాస్పందన ఎవరు కనబడిన, అసాంఘిక చర్యలకు పాల్పడిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుటుంబభారంతో మహిళా ఆత్మహత్య


టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అప్పుల బాధ, కుటుంబ భారంతో గంగాధరి వాణి(44) అను మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. దేవాపూర్ ఎస్ఐ ఏ గంగారాం తెలిపిన వివరాల ప్రకారం, గంగాధరి వాణి కి గత 20 సంవత్సరాల క్రితం దేవాపూర్ గ్రామానికి చెందిన అయిన శంకర్ తో వివాహం జరగగా వారికి విజ్ఞతేజ్ అను 11 సంవత్సరాల బాలుడు కలడు. గంగాధరి వాణి భర్త శంకర్ గత కొన్ని సంవత్సరాల నుండి మద్యానికి బానిసై, ఎటువంటి పనులు చేయకపోవడంతో, ఆమె కుట్టు మిషిన్ కుట్టుకుంటూ, ఇంటి భారాన్ని మోసేది. వచ్చిన డబ్బులు కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో బాధపడుతూ ఉండేది. ఆగస్టు 6న కుటుంబ భారం, అప్పుల బాధను భరించలేక తెలియని పురుగుల మందు తాగి అస్వస్థతకు లోనైంది. గమనించిన భర్త శంకర్ ఆమెను దేవాపూర్ సిమెంట్ కంపెనీ ఆసుపత్రికి తీసుకువెళ్లి, అక్కడి నుండి పరిస్థితి విషమించడంతో అంబులెన్స్ లో ఆమె భర్త శంకర్, తమ్ముడు రవీందర్ లు కరీంనగర్ లోని మెడి కవర్ ఆసుపత్రి తీసుకెళ్లి చికిత్స చేయిస్తుండగా, ఆగస్టు 7న చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈమేరకు మృతిరాలి తండ్రి భూమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నమని ఎస్ఐ తెలిపారు.

# పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా ఎర్ర హరికిషన్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ హరికిషన్ ఎర్ర, తెలంగాణ శాసనమండలి సభ్యులు శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి,పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గుండు లక్ష్మణ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పులగం దామోదర్ రెడ్డి,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, తీగల నరేష్ ఎంపిక చేశారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, జిల్లా శాఖ బాధ్యులు వివిధ మండల శాఖల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు సోదర ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరూ అభినందించారు శ్రీవర హరికిషన్ గారు గతంలో ఉమ్మడి తుంగతుర్తి మండలానికి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు రాష్ట్ర కార్యదర్శిగా ఉపాధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర శాఖ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

# అనాధలుగా మారిన ఆడపిల్లలకు ఆర్థిక సాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన తడకమళ్ళ వెంకన్న, అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో వారి ఇద్దరు ఆడపిల్లలు అనాధలుగా దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న వారికి శుక్రవారం నల్గొండ జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 6500 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని జిల్లా అధ్యక్షులు మాతంగి వీరబాబు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి ఎల్లవేళలా అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయ శాఖ ఉద్యోగులు రంగోజు గిరిధర్ , మారం రాజ్ వంశీ , ఎండి నజీర్ , కత్తులనేతాజీ , వీరితో పాటు తుంగతుర్తి కి చెందిన మొగలగాని వంశీ గౌడ్, అంబటి రాములు, అంబటి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.




**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
09-08-2025



# ఇసికి ఐదు ప్రశ్నలు..

(మొదటి పేజీ తరువాయి)..




ఎన్నికల కమిషన్ ఓట్ల దొంగతనం నిర్వహించడంతో బిజెపితో కుమ్మక్కవుతోందని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో జరిగిన చోరీని తాము పట్టుకున్నామని, అది వారికీ తెలుసునని, అందువల్లనే, ఈసీ బీహార్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టిందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తన యూట్యూబ్ చానల్ లో విడుదల చేసిన వీడియోలో గాంధీ ఈ ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని, ఎన్నికలను దోపిడీకి బిజెపితో కలిసి కుట్రపన్నుతున్నదని కూడా ఆయన ఆరోపించారు. దేశవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల్లో ఓ పద్ధతి ప్రకారం ఓటు చోరీని ఓ మోడల్ గా ఉపయోగిస్తున్నారని మీడియా సమావేశంలో వెల్లడించిన రాహుల్ గాంధీ కాంగ్రెస్ చేసిన దర్యాప్తు, దానిలో వెల్లడైన విషయాలను వివరిస్తూ వీడియోను విడుదల చేశారు. 2024 లోక్ సభ ఎన్నికలలో కర్ణాటక లోని ఓ అసెంబ్లీ సెగ్మెంట్ లో జరిగిన అక్రమాలు, కాంగ్రెస్ దర్యాప్తులో వెల్లడైన వివరాలను ఈ వీడియో తేటతెల్లం చేసింది. కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ లోక్ సభ స్థానంలో మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్ లో ఐదు రకాల అవకతవకలు జరిగాయని, లక్షకు పైగా ఓట్లు దొంగిలించబడ్డాయని వీడియోలో రాహుల్ నొక్కి చెప్పారు. మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్ లో లక్షా 250 ఓట్లు దొంగిలించబడ్డాయని రాహుల్ వాదించారు. మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో 1,00,250 ఓట్లు దొంగిలించబడ్డాయని ఆయన చెబుతున్నారు. దేశవ్యాప్తంగా అలాంటి 100 సీట్లలో అక్రమాలు జరిగాయని తాను నమ్ముతున్నట్లు తెలిపారు. ఇక్కడ జరిగిందే ఆ సీట్లలోనూ జరిగింది అని రాహుల్ ఆరోపించారు. బీజేపీకి 10-15 సీట్లు తక్కువగా వచ్చి ఉంటే, మోదీ ప్రధాని అయ్యేవారు కాదు. ఇండియా బ్లాక్ ప్రభుత్వంలో ఉండేదని పేర్కొన్నారు. మహదేవపురలో మహదేవ పుర సెగ్మెంట్ ఓట్ల చోరీని విశ్లేషిస్తూ, నియో జకవర్గంలో లక్షా 250 ఓట్లు చోరీ అయ్యాయి. 11,965 నకిలీ ఓటర్లు, 40వేల 9 నకిలీ, చెల్లని చిరునామాలలో ఉన్నవారు. 10,456 మంది బల్క్ ఓటర్లు లేదా ఒకే అడ్రస్ లో ఉన్నవారు. 4,132 మంది చెల్లని ఫోటోలు కలిగిన ఓటర్లు, 33,692 మంది ఓటర్లు కొత్త ఓటర్ల ఫామ్ 6 లో మిస్సింగ్ అయిన వారు అని ఆయన తెలిపారు. ఒక్క మహదేవపుర సెగ్మెంట్ లోనే 11,965 మంది డూప్లికేట్ ఓటర్లు ఉన్నట్లు గాంధీ ఆరోపించారుఒక గురుకీరత్ సింగ్ దాంగ్ అనే వ్యక్తి నాలుగు బూత్ లలోనీ ఓటర్ల లిస్ట్ లో కన్పించాడని ఆయన దుయ్యబట్టారు. తమకు సందేహాలు వచ్చినప్పుడు ఓటర్ల జాబితా, వీడియో రికార్డింగ్ ఇవ్వాలని డిమాండ్ చేసినా,తమకు ఓటర్ల జాబితా కానీ, వీడియో రికార్డింగ్ కానీ ఇవ్వలేదని, ఇదే తమ అనుమానాలకు మూలం అని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఎమ్మెల్యే కృష్ణా రావు సమీక్ష

### జూబ్లీహిల్స్ లో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేద్దాం.. కృష్ణారావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గానికి సంబంధించిన కార్పొరేటర్లకు ఎర్రగడ్డ డివిజన్ బూత్ స్థాయి బాధ్యతలను కేటాయించి బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ సారథ్యంలో హైదరాబాద్ నగరాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నాము నేడు నిరుపేదలు బ్రతికే పరిస్థితి లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కారణంగా చిరు వ్యాపారస్తుల నుంచి పెద్ద స్థాయి వ్యాపారాలు కూడా దెబ్బతినడం.. అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని గుర్తు చేస్తూ అభివృద్ధిని కేసీఆర్ ఏ విధంగా చేసి చూపించారో ఆ నాటి పరిపాలన గుర్తుకు తేవాలని.. ప్రజలంతా కూడా కాంగ్రెస్ ప్రభుత్వంతో విసిగి వేసారి పోయారని తిరిగి మళ్ళీ జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేద్దాం అని పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో.. కోఆర్డినేటర్ సతీష్ అరోరా.. నియోజకవర్గ కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్ , ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్,... పగడాల శిరీష బాబురావు మహేశ్వరి శ్రీహరి, సబియా గౌసుద్దీన్ , మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ మందడి శ్రీనివాసరావు.. మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు ,తూము శ్రవణ్ కుమార్ ఎర్రగడ్డకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## జిహెచ్ఎంసి శానిటేషన్ కార్మికులకు కిట్లు పంపిణీ చేసిన జగదీశ్వర్ గౌడ్...

### కార్మికుల కృషితోనే మన నగరం శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటోంది..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శానిటేషన్ కార్మికులు మన నగర జీవన వ్యవస్థలో (ప్రశంసలేకుండా సేవ చేసే వీరులు) వారి కృషితోనే మన నగరం శుభ్రంగా,ఆరోగ్యంగా ఉండగలుగుతోంది అని అన్నారు గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి. జగదీశ్వర్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ శశిరేఖ,డివిజన్ నాయకులుతో కలిసి మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయ హిల్స్ లోని మాధాపూర్ వార్డు కార్యాలయంలో జిహెచ్ఎంసి శానిటేషన్ కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు. నగర శుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణలో శానిటేషన్ కార్మికులు అందిస్తున్న అమూల్య సేవలను గుర్తించి, ఈ కార్యక్రమం నిర్వహించబడిందని అన్నారు.ఈ సందర్భంగావి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ:వారి కృషిని గుర్తించి,అవసరమైన మద్దతును అందించడం మన బాధ్యత అని."ఫ్రంట్‌లైన్ కార్మికుల సంక్షేమం, గౌరవం హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని భవిష్యత్తులో కూడా వారి పక్షాన నిలుస్తుందని ఆయన తెలిపారు.ఈ కిట్లలో అత్యవసర రక్షణ పరికరాలు, పారిశుద్ధ్య వస్తువులు,గ్లౌజులు,మాస్కులు,శానిటైజర్లు ఉన్నాయని,ఇవి కార్మికుల ఆరోగ్య భద్రత కోసం అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్,నాయకులు మహేష్ ముదిరాజ్,అంజాద్,సురేష్,సర్దార్,శంకర్ గౌడ్, ప్రేమ్,మహిళల నాయకులు అనిత,శ్రీజ రెడ్డి,మెడికల్ ఆఫీసర్ రవి కుమార్,సానిటేషన్ ఆఫీసర్ శ్రీనివాస్,ఎస్ఆర్పి శ్రీనివాస్ రెడ్డి,సిబ్బంది సంతోష్, నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# యూరియా అక్రమ రవాణా అడ్డుకట్ట

### ములుగులో పీఎసీసీ గోదాములపై పోలీసులు, అధికారులు తనిఖీలు

టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు జిల్లా ప్రతినిధి



యూరియా నిల్వలు అక్రమంగా మళ్లిపోకుండా పీఎసీసీ గోదాములపై అధికారులు ములుగులో సడెన్ తనిఖీలు జరిపారు. ములుగు సీఐ డి.సురేష్, ఎస్సై సిహెచ్. వెంకటేశ్వర రావు, మండల వ్యవసాయ అధికారి ఆర్. పరమేశ్వర్ నేతృత్వంలో శుక్రవారం గోదాములను పరిశీలించారు. తనిఖీలో గోదాం నిర్వాహకులను ప్రశ్నించిన అధికారులు ప్రస్తుతం ఉన్న యూరియా నిల్వలు, అవసరమైన పరిమాణం వివరాలు సేకరించారు. నిల్వలు సరిపడా ఉంచుకోవాలని, బ్లాక్‌లో విక్రయించరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రైతులతో మాట్లాడుతూ ఎరువులు సమయానికి అందుతున్నాయా, ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. అదే విధంగా అక్రమ రవాణా అడ్డుకునేందుకు ములుగు లెజెండ్ వెయ్‌బ్రిడ్జ్ వద్ద చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి వాహన తనిఖీలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో ములుగు పోలీసు సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కూలిన మల్లంపల్లి బ్రిడ్జి

### ములుగు జాతీయ రహదారిపై స్తంభించిన రవాణా

### ఏళ్లు గడుస్తున్న పూర్తికాని రోడ్డు పనులు



టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు

ములుగు వరంగల్ జాతీయ రహదారిపై మల్లంపల్లి సమీపంలో ఉన్న వంతెన శనివారం కూలిపోయింది. దీంతో వరంగల్ నుండి ములుగు, ఏటూరు నాగారం, భద్రాద్రి దిశగా వెళ్లే వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని వాహన దారులకు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించారు. దీంతో ప్రయాణికులు అదనంగా 20 కిలోమీటర్ల దూరం ప్రయాణించి గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వస్తోంది.

### ఏళ్లు గడుస్తున్న పూర్తికాని రోడ్డు పనులు

ములుగు జిల్లాలో రహదారి పనులు ఏళ్లుగా లాగడమే తప్ప పూర్తికావడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందుచూపు లేని అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ అలసత్వం కారణంగా వంతెన కూలిపోయిందని ఆరోపించారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “వంతెన కూలిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి బాధ్యులైన అధికారులు, కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి” అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కీటక జనిత వ్యాధులు నివారించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు జిల్లా ప్రతినిధి



వర్షాకాలంలో వచ్చే కీటక జీనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ నియంత్రణ కార్యక్రమాలు జిల్లాలో అమలుతీరును పరిశీలించడానికి జాయింట్ డైరెక్టర్ కీటక జనిత నియంత్రణ అధికారి డాక్టర్ అమర్ సింగ్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగును సందర్శించి, మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సమయపాలన పాటించాలని తెలిపారు. హాస్పటలోఉన్న అన్ని వార్డులను పరిశీలించి, వైద్య సేవలు పొందుతున్న రోగులకు అందుతున్న వైద్య సేవలతీరుని అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ బ్యాంకులో అన్ని గ్రూపుల రక్త నిల్వలను నిల్వ ఉంచుకోవాలని, డ్రగ్ స్టోర్ లో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకుని మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ లాంటి వర్షాకాల వ్యాధులకు ఇచ్చే చికిత్స మందులను సమకూర్చుకోవాలని, జ్వరం ఉన్న ప్రతి రోగికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు తప్పనిసరిగా చేయాలని, టీ హబ్బులో అన్ని రకాల రక్త పరీక్షలను చేసి వాటి రిపోర్టులను సరి అయిన టైంలో అన్ని హాస్పిటలకు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ చంద్రశేఖర్, హాస్పిటల్ అడిషనల్ డెరైక్టర్ గఫర్, టీ బిహబ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబిర్ చెరువు నాలా ను పరిశీలించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ లోని శిల్పా బృందావనం కాలనీ లో అంబిర్ చెరువు నుండి వచ్చే తూముకి నాలా కనెక్షన్ శిల్ప బృందవన్ 60 ఫీట్ రోడ్డు నుండీ బయట ఉన్న ఎల్లమ్మ చెరువు లో కలిసేలా ఆ నాలా ఉందీ కానీ గత 6, 7 నెలలుగా శిల్పా బృందావనం కాలనీ కి ఆనుకొని ఉన్న నాలా మొత్తం కూడా బయట వ్యక్తుల ఆక్రమణలకు గురై పూర్తిగా కబ్జా చేసుకొని ఇళ్లు కట్టుకోవడంతో నాలా కనుమరుగయ్యి శిల్పా బృందావనం కాలనీ లోని నీళ్లు వెళ్లకుండా కాలనీ మెయిన్ గేట్ దగ్గర ఉన్న ఆలయం వద్ద జామ్ అయ్యి డ్రైనేజీ పొంగడంతో నీళు నిండి కాలనీ వాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు దీనికి సంబంధించి గతంలో కాలనీ అసోసియేషన్ వారు ఎమ్మెల్యే కి తెలుపగా వారు వచ్చి పర్యవేక్షించి ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కానీ అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ యదావిధిగా పునరావృతం అవుతుందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు... విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు కాలనీ చుట్టూ ఉన్న పరిసరాల్లో పర్యవేక్షించి ఈ సమస్యను ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

## ఎస్ఎల్‌బిసి పనుల పునరుద్ధరణకు రూట్ మ్యాప్

(మొదటి పేజీ తరువాయి)..

ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు పర్వత భూభాగంలో ఉన్నందున హెలికాప్టర్ సర్వే తప్పనిసరైందన్నారు. ప్రాజెక్టు పునరుద్దరణ పనులు ప్రారంభానికి ఈ సర్వే ఎంతో దోహదపడుతుందన్నారు. దీంతో పాటు జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జిఎస్ఐ)ని కూడా ఈ పనుల్లో భాగస్వామ్యం చేస్తామన్నారు. పునరుద్దరణ పనులు ప్రణాళిక బద్దంగా నిర్వహించేందుకు ఏరియల్ లైడార్ సర్వే కూడా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం పొందిన అంచనా వ్యయాన్ని మించనీయకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగవంతంగా పూర్తిచేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.

### సింగూరు డ్యామ్‌కు భద్రత చర్యలు

సింగూరు డ్యామ్ పరిస్థితులను పరిశీలించి అత్యవసరంగా భద్రతాచర్యలు చేపట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వర్షాకాలంలో రాష్ట్రంలో ఉన్న డ్యామ్‌లు, రిజర్వాయర్లతో పాటు అన్ని జలాశయాలను నిత్యం పర్యవేక్షించాలని సూచించారు.

### సమ్మక్క సారక్క బ్యారేజిపై నివేదిక

రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న సమ్మక్క బ్యారేజ్‌తో పాటు ఎపిలోని పోలవరం బ్యాక్ వాటర్‌తో ఛత్తీస్‌ఘడ్ పై చూపే ప్రభావాలపై ఐఐటి ఖరగ్‌పూర్ జరిపిన అధ్యనం నివేదిక ప్రభుత్వానికి అందినట్లు మంత్రి తెలిపారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని తుపాకులగూడెం గ్రామం సమీపంలో నిర్మిస్తున్న సమ్మక్క బ్యారేజి నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. సమ్మక్క బ్యారేజ్ నిర్మాణంతో ఛత్తీస్‌ఘడ్‌లో సుమారు నలబై హెక్టార్ల భూములు ముంపు నకు గురవుతుందని ఐఐటి ఖరగ్‌పూర్ నివేదికలో పేర్కొన్నట్లు తెలిపారు. దీని ప్రభావం ఛత్తీస్‌ఘడ్ లోని కోటూర్, తార్లగూడ, గంగారాం, కంబల్పేట లలో దాదాపు 10.9 చదరపు కిలోమీటర్ల భూభాగం ముంపునకు గురవుతుందని అధ్యయనంలో తేలిందన్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో చర్చించి ప్రాజెక్టు అవసరమైన అనుమతులు తీసుకుంటామని మంత్రి తెలిపారు. సమ్మక్క సారక్క బ్యారేజి నిర్మాణం ద్వారా సుమారు 6.94టిఎంసిల నీటితో 16.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999